ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

NO
SMOKING
ALCOHOL
SAY NO TO DRUGS

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 74 శుక్రవారం 27 - 02 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in VOLUME : 01 Issue : 74 Friday 27 - 02 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## తెలంగాణ ప్రజలు
# ఆధిపత్యాన్ని స్వీకరించరు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సమక్క, సారక్క, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారని వ్యాఖ్య
- ట్రైనింగ్ పూర్తి చేసుకున్న గ్రూప్1, 2 అధికారుల వెలిడిక్టరీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 271 మంది గ్రూప్1, 171 మంది గ్రూప్2 అధికారులు, 51 మంది మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు పాల్గొన్నారు
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టామన్నారు
- మెకానికల్‌గా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులను కలవటానికి రాలేదన్న సీఎం ఇదొక భావోద్వేగమని తెలిపారు



**వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 26 :** తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని స్వీకరించరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు వ్యతిరేకంగా కొట్లాడేవారు శ్రీమంతులు కాదని పేర్కొన్నారు. సమక్క, సారక్క, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న గ్రూప్1, 2 అధికారుల వెలిడిక్టరీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందులో 271 మంది గ్రూప్1, 171 మంది గ్రూప్2 అధికారులు, 51 మంది మిలటరీ ఇంజినీరింగ్ - మిగతా 2 లో

## పేదవాళ్ల ఇళ్లను కూలుస్తూ.. వేల కోట్లతో పార్కులా?

- రేవంత్ సర్కార్‌పై ఈటల ధ్వజం
- మూసీ ప్రక్షాళన పేరుతో వందలాది ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని ఈటల మండిపాటు
- పేదలకు కొత్తగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వకపోగా, ఉన్న నీడను లాక్కుంటున్నారని విమర్శ
- ఈ పరిణామాలపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్



**వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 26 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తూ ప్రభుత్వం బడుగు జీవుల ఉసురు పోసుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన, మూసీ ప్రక్షాళన పేరుతో వందలాది ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని, మధుపార్క్ వంటి అపార్ట్‌మెంట్లలో నివసించే వారి - మిగతా 2 లో


2 లో

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే
## ఇదే స్థలంలో ఇళ్లు కట్టిస్తాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వెలుగుమట్ల భూదాన్ భూ బాధితులను కలిసిన కేటీఆర్
- 60 ఎకరాల భూమిపై ముగ్గురు మంత్రుల కన్ను పడిందని ఆరోపణ
- పోలీసుల పహారాలో పేదల ఇళ్లను కూల్చేశారని మండిపాటు


2 లో

## ఇక ఇజ్రాయెల్ లోనూ
## మన యూపీఐ సేవలు

- ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలు అందుబాటులోకి
- ప్రధాని మోదీ పర్యటనలో కుదిరిన కీలక ఒప్పందం
- వేగంగా, చౌకగా మారనున్న డిజిటల్ లావాదేవీలు
- క్రిటికల్ టెక్నాలజీ రంగాల్లోనూ భాగస్వామ్యానికి నిర్ణయం
- ఇప్పటికే 8కి పైగా దేశాల్లో యూపీఐ సేవలు

## 'ఆపరేషన్ సిందూర్ 2.0'



2 లో

- 'ఆపరేషన్ సిందూర్ 2.0' ఊహలకు అందనంత భయంకరంగా ఉంటుంది
- భారత సైనికాధికారి మనోజ్ కుమార్ కటియార్
- సరిహద్దుల్లో ప్రచ్ఛన్న యుద్ధం సాగిస్తున్న పాకిస్థాన్
- ఈసారి ప్రతిస్పందన 'ఆపరేషన్ సిందూర్' కంటే భీకరంగా ఉంటుందన్న ఎల్జీ మనోజ్ కుమార్
- తాము ఎంతటి కఠిన నిర్ణయానికైనా వెనుకాడబోమని హెచ్చరిక

## భారత్-ఇజ్రాయెల్ మధ్య
# కీలక ఒప్పందాలు

- మైత్రి మరింత బలపడిందన్న మోదీ, నెతన్యాహు
- భారత్-ఇజ్రాయెల్ బంధం 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి
- ఏఐ, క్వాంటం టెక్నాలజీపై కొత్త ఒప్పందం
- సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ సంఖ్యను 100కి పెంచాలని నిర్ణయం
- తమ బంధం ప్రతి సవాల్‌ను తట్టుకుని నిలిచిందన్న ప్రధాని మోదీ
- ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాడతామని ఇరు దేశాల స్పష్టీకరణ



**వార్త సంధ్య, ఢిల్లీ, ఫిబ్రవరి 26 :** భారత్, ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు ప్రతి సవాల్‌ను తట్టుకుని కాలపరీక్షకు నిలిచాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పరస్పర విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై ఏర్పడిన ఈ బంధం ఎంతో బలమైనదని పేర్కొన్నారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని 'శాంతి, ఆవిష్కరణ, శ్రేయస్సు కోసం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం'స్థాయికి పెంచుతూ చారిత్రక నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.జెరూసలేంలో గురువారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ మాట్లాడారు. అంతకుముందు ఇరు దేశాల - మిగతా 2 లో


2 లో

## జగన్ చేతకానితనం వల్లే
# సీమ లిఫ్ట్ ఆగింది

- టీడీపీ మంత్రుల ధ్వజం
- రాయలసీమ ఎత్తిపోతల పథకంపై శాసనమండలిలో తీవ్ర వాగ్వాదం
- వైసీపీ హయాంలోనే పనులు ఆగిపోయాయని మంత్రులు నిమ్మల, పయ్యావుల వెల్లడి
- సీమకు ఐదేళ్లలో జగన్ చేసిందేమీ లేదని, ఆయనో రాయలసీమ ద్రోహి అని విమర్శ
- తమ ప్రభుత్వ హయాంలో సీమ ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించామన్న మంత్రులు
- ఎన్జీటీ ఆదేశాలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని తీవ్ర ఆరోపణలు




2 లో

## సిట్ ముందు లొంగిపోయిన
## ముప్పిడి అవినాశ్ రెడ్డి

- ఏపీ మద్యం స్కాంలో కీలక పరిణామం
- ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడు అవినాశ్ రెడ్డి సిట్ ముందు లొంగుబాటు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇవాళ లొంగిపోయిన అవినాశ్ రెడ్డి
- వైసీపీ హయాంలో జరిగిన రూ.3,500 కోట్ల స్కాంలో ఈయన ఏ7 నిందితుడు
- ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ నేతృత్వంలో కొనసాగుతున్న సిట్ దర్యాప్తు

## నదుల అనుసంధానంతో
# నీటి సమస్యలు తగ్గుతాయి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- సాగునీటి రంగంపై శాసనసభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- గోదావరి నుంచి వృథాగా సముద్రంలోకి వెళ్లే వరద జలాలను తరలిస్తామని వెల్లడి
- పోలవరం-నల్లమల అనుసంధానంతో ఎవరికీ నష్టం లేదని రెండు రాష్ట్రాలకూ లాభమేనన్న సీఎం చంద్రబాబు
- వచ్చే ఏడాది మే 15 నుంచే నారుమళ్లకు నీరందించేలా ప్రణాళికలు సిద్ధం
- నీళ్లు రాకుండానే వెలిగొండకు రిబ్బన్ కట్ చేసి గత పాలకులు క్రెడిట్ కొట్టేశారు
- రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై త్వరలోనే బ్లూప్రింట్ విడుదల చేస్తామని వెల్లడి
- ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే లక్ష్యమని స్పష్టీకరణ



**వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 26 :** పోలవరం-నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని, దీనిపై పొరుగు రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వృథాగా సముద్రంలోకి పోతున్న గోదావరి వరద జలాలను మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా తరలిస్తామని ఆయన శాసనసభలో వివరించారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పుడు తాము ఎన్నడూ అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేశారు. ఈ అనుసంధాన ప్రాజెక్టు వల్ల రెండు తెలుగు రాష్ట్రాలకూ మేలు జరుగుతుందని ఆయన అన్నారు. శాసనసభలో సాగునీటి రంగంపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

**మే 15కే నారుమళ్లకు నీళ్లు**

రాష్ట్రంలో నీటి భద్రతకు కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళుతోందని చంద్రబాబు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర - మిగతా 2 లో

# సంపాదకీయం

## 'కృత్రిమ' సదస్సు



కృత్రిమ మేధ (ఏఐ)రంగంలో భారత్ సాధించిన విజయాలు చూసి ప్రపంచదేశాల అధినేతలు ఆశ్చర్యపోయారంటూ, ఢిల్లీలో జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్2026ని ఒక గొప్ప మేలిమలుపుగా తన ఆదివారం నాటి మన్‌కీబాత్‌లో అభివర్ణించారు ప్రధాని నరేంద్రమోదీ. రాబోయేరోజుల్లో ఏఐ శక్తిని ఎంత సమర్థంగా, సవ్యంగా ఉపయోగించుకోవచ్చునో ఈ సదస్సు తెలియచెప్పిందన్నారు ఆయన. సదస్సుకు ప్రపంచదేశాల అధినేతలు, గ్లోబల్‌స్థాయి కంపెనీల సీఈవోలు హాజరైన విషయాన్ని గుర్తుచేశారు. అమూల్ రైతులు తమ పాడిపశువులను ఏఐ సాయంతో సాకడం నుంచి, ప్రాచీన విజ్ఞానాన్ని ఏఐ టెక్నాలజీతో పరిరక్షిస్తూ కొత్తతరానికి అందించడం వరకూ భారత్ సాధిస్తున్న పలు విజయాలు చూసి వారంతా ఆశ్చర్యపోయారని మోదీ చెప్పారు. ఇక, ఆ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్నంగా నిరసనలు తెలపడం మీద ఆదివారం నాటి తన మీరట్ పర్యటనలో మోదీ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఒక గ్లోబల్ సదస్సును కాంగ్రెస్ తన మురికిరాజకీయాలకు వేదికగా మార్చి భారత్‌కు తలవంపులు తెచ్చిందన్నారు. ఊళ్ళోపెళ్ళి జరిగితే ఊరంతా కలిసి వైభవంగా దానిని జరిపిస్తుందని, కానీ, ఒక ప్రభుత్వ కార్యక్రమాన్ని కూడా అప్రదిష్ఠపరచేందుకు కాంగ్రెస్ ప్రయత్నించి, స్వదేశాన్నే అవమానించిందన్నారు. కాంగ్రెస్ తన సమాధిని తవ్వాలనుకుంటోందని, తన తల్లిని సైతం దూషించిందని, కానీ, దేశ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూడడం మాత్రం సహించరానిదని ఆయన తీవ్ర స్వరంతో హెచ్చరించారు.మూడు స్వదేశీ ఏఐ మోడల్స్ ఆవిష్కరించడం సహా, వర్థమాన ప్రపంచంలో తొలిసారిగా జరిగిన ఈ సదస్సు భారత్ కచ్చితంగా గర్వించదగ్గది. అతివేగవంతమైన మార్పులతో కృత్రిమమేధ అన్ని రంగాలమీదా ప్రభావం చూపుతున్న తరుణంలో, దానిని చర్చించి, భవిష్యత్ పరిణామాలను, ఉపద్రవాలను గుర్తించి మార్గాంతరాన్ని అన్వేషించడం అత్యవశ్యకం. మిగతా ప్రపంచం, అందునా అమెరికా, చైనా వంటివి ఏఐలో ఎక్కడున్నాయో తెలిసిందే కనుక, భారత్ ఇప్పటివరకూ చేసిందేమిటో, చేయాల్సింది ఎంతో కూడా ఈ సదస్సు గుర్తుచేసింది. మానవ వనరులకు, నైపుణ్యానికీ భారత్‌లో కొదువలేదని మన నాయకులు ఇటువంటి అంతర్జాతీయ వేదికలమీద చెబుతూంటారు. ఇప్పటికీ విదేశీ నమూనాలు, ఉత్పత్తులమీదే అధికంగా ఆధారపడవలసివస్తున్న నేపథ్యంలో, ప్రపంచాన్ని ప్రభావితం చేసే స్థాయికి ఎదగడానికి పెట్టుబడులనుంచి, పరిశోధనల వరకూ మనం పెంచుకోవాల్సినవి ఏమిటో, అందుకు ఎంతకాలం పడుతుందో ఈ సదస్సు పరోక్షంగా గుర్తుచేసింది. అతిపెద్ద ఏఐ వినియోగదారుగా, సాంకేతిక దిగ్గజ సంస్థలకు విస్తారమైన మార్కెట్‌గా, పరిశోధనలూ పరీక్షలకు కేంద్రంగా ఉపకరిస్తున్న మనం వినూత్న విధానాల రూపకల్పనతో అత్యంత దూకుడుగా వ్యవహరించాల్సి ఉంది.సదస్సు ఆరంభమైన రోజునే ఏర్పాట్లలో లోటుపాట్ల వల్ల చోటుచేసుకున్న తీవ్ర గందరగోళం, తొక్కిసలాట, చిన్నాచితకా దొంగతనాలు ఇత్యాదివి ప్రపంచవ్యాప్తంగా ప్రచారమై, కేంద్ర ఐటీమంత్రి క్షమాపణలు కూడా చెప్పుకోవాల్సి వచ్చింది. ఇంతటి ఘనమైన సదస్సును నిర్వహిస్తున్నప్పుడు ఇంకాస్తంత జాగ్రత్తలు తీసుకొనివుంటే సరిపోయేది. ఇక సదస్సు తీర్మానాలు, సంకల్పాలమీద లోతైన చర్చ జరగాల్సి ఉంది. సర్వజన హితానికి కృత్రిమమేధ ఉపకరించాలన్న మాటలు వినసొంపుగా ఉంటాయి కానీ, అది కోట్లాదిమంది పొట్టకొడుతుందన్న అంచనాలను, భయాలను ఈ సదస్సు దూరం చేయలేకపోయింది. ఉప్పెనలాగా వచ్చిపడుతున్న ఏఐ అన్ని రంగాలనూ కుదిపేసి, తమ జీవితాలను చిదిమేస్తుందన్న భయం యువతలో అధికంగా ఉండటం సహజం. జీ8, జీ20, డావోస్ ఇత్యాది అనేకానేక సదస్సుల్లో నిరసన ప్రదర్శనలు, ఆందోళనలు జరుగుతూండటం చూస్తూనే ఉన్నాం. ఉపాధి గురించి ప్రశ్నిస్తున్న యూత్ కాంగ్రెస్ హద్దులు దాటిన నిరసన ప్రదర్శనకంటే, గల్గోటియా యూనివర్సిటీ మన దేశానికి తెచ్చిపెట్టిన తలవంపులు ఎక్కువన్నది పాలకులు గుర్తించాలి. చైనా మార్కెట్‌లో కొనుక్కొచ్చిన ఒక రోబో కుక్కను ఈ అంతర్జాతీయ ఏఐ సదస్సులో తమ సృష్టిగా నిర్భయంగా ప్రకటించి, భారత్ ఏఐ ప్రతిభకు నిదర్శనంగా అభివర్ణించడానికి అది అస్మదీయ విద్యాసంస్థ కావడమే కారణమని ప్రచారం జరుగుతోంది. నీతిబాహ్యంగా నడిచి, ఇంతటి ఘోరపాపానికి పాల్పడ్డా కూడా దానిమీద ఉన్నతస్థాయి చర్యలకు ఉపక్రమించకపోవడం మరీ ఆశ్చర్యం. ఒక విదేశీ కృత్రిమ కుక్కతో తన వ్యాపారం పెంచుకోవడానికి ఈ సంస్థ చేసిన ప్రయత్నం స్వదేశీ మోడల్ 'సర్వం ఏఐ' ప్రపంచ మీడియాలో వెలిగిపోవాల్సిన రోజును చీకటిమయం చేసింది.

## ఇక ఇజ్రాయెల్ లోనూ మన యూపీఐ సేవలు

భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) తన సేవలను మరో దేశానికి విస్తరించింది. భారత్, ఇజ్రాయెల్ మధ్య డిజిటల్, ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ యూపీఐ వినియోగంపై నేడు కీలక ఒప్పందం కుదిరింది. ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల ఇజ్రాయెల్ పర్యటన ముగింపు సందర్భంగా ఈ చారిత్రక ఒప్పందంపై సంతకాలు జరిగాయి.ఈ ఒప్పందంలో భాగంగా, ఇజ్రాయెల్ దేశీయ చెల్లింపుల వ్యవస్థతో యూపీఐని అనుసంధానిస్తారు. దీనివల్ల ఇరు దేశాల మధ్య చెల్లింపులు మరింత వేగంగా, సులభంగా, తక్కువ ఖర్చుతో పూర్తి చేసేందుకు మార్గం సుగమం అవుతుంది. ఈ పరిణామంపై ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. "ఇజ్రాయెల్‌లో యూపీఐ వినియోగానికి ఒప్పందం కుదరడం ఆనందంగా ఉంది" అని ఆయన తెలిపారు. ఈ ఒప్పందంతో ఇరు దేశాల్లోని వ్యాపారాలకు లావాదేవీల ఖర్చులు, సమయం తగ్గుతాయని భావిస్తున్నారు.యూపీఐ ఒప్పందంతో పాటు పలు కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాని వెల్లడించారు. "కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం, కీలక ఖనిజాలు వంటి రంగాల్లో సహకారం కోసం 'క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ పార్ట్‌నర్‌షిప్' ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అణుశక్తి, అంతరిక్ష రంగాల్లోనూ కలిసి పనిచేస్తాం" అని మోదీ వివరించారు.భారత్‌లో యూపీఐ వ్యవస్థ ఇప్పటికే అత్యంత ప్రజాదరణ పొందింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ అధ్యయనం ప్రకారం, దేశంలోని మొత్తం లావాదేవీల్లో 57 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. ముఖ్యంగా 18-25 ఏళ్ల యువతలో 66 శాతం మంది యూపీఐని వినియోగిస్తున్నారు. ప్రస్తుతం యూఏఈ, సింగపూర్, ఫ్రాన్స్, శ్రీలంక సహా 8కి పైగా దేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. తాజాగా ఈ జాబితాలో ఇజ్రాయెల్ కూడా చేరింది.

## 'ఆపరేషన్ సిందూర్ 2.0'

సరిహద్దుల్లో పాకిస్థాన్ సాగిస్తున్న ప్రచ్ఛన్న యుద్ధంపై భారత సైన్యం తీవ్రస్థాయిలో మండిపడింది. గతేడాది పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' కంటే ఈసారి ప్రతిస్పందన మరింత భీకరంగా ఉంటుందని వెస్ట్రన్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ హెచ్చరించారు. ఊహలకు అందనంత భయంకరంగా ఉంటుందని అన్నారు. గతంలో భారత క్షిపణులు పాక్ వైమానిక స్థావరాలను, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినప్పుడు పాక్ సైన్యం కాల్పుల విరమణ కోసం భారత కాళ్లపై పడిందని ఆయన గుర్తుచేశారు.నేరుగా యుద్ధం చేసే ధైర్యం లేక ప్రాక్సీల ద్వారా ముసుగు దాడులకు పాకిస్థాన్ పాల్పడుతోందని, ఆ దేశం ఒక దుర్భరమైన, బలహీనమైన స్థితిలో ఉందని కటియార్ విశ్లేషించారు. పరిస్థితిని బట్టి తాము ఎంతటి కఠిన నిర్ణయానికైనా వెనుకాడబోమని, గతంలో చేసిన దానికంటే ఈసారి దెబ్బ తీవ్రత మరింత బలంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఒకవేళ పాక్ తన తీరు మార్చుకోకపోతే, మరోసారి విధ్వంసాన్ని చవిచూడక తప్పదని వ్యాఖ్యానించారు.

## పేదవాళ్ల ఇళ్లను కూలుస్తూ.. వేల కోట్లతో పార్కులా?

ఆవేదన ప్రభుత్వానికి వినిపించడం లేదా అని నిలదీశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా, పేదలకు కొత్తగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వకపోగా, ఉన్న నీడను లాక్కోవడం దారుణమని ధ్వజమెత్తారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలు, విద్యార్థుల డైట్ ఛార్జీలకు నిధులు లేవని చెబుతున్న సర్కారు... వేల కోట్లు వెచ్చించి గాంధీ పార్కు నిర్మించాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. "బడా బాబులు వందల ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే చూస్తూ ఊరుకుంటున్న పాలకులు, సామాన్యుడిపై మాత్రం జులుం ప్రదర్శిస్తున్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ వద్ద 120 ఎకరాల భూమి అన్యాక్రాంతమైనా పట్టించుకునే నాథుడే లేడు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ గాంధీ పార్కు కట్టాలనుకుంటే, కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన భూముల్లో నిర్మించుకోవాలి కానీ, పేదల ఇళ్లను పడగొట్టి కాదని అన్నారు.తెలంగాణలో జరుగుతున్న ఈ పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని, ఇక్కడి 'దుర్మార్గాలను' తక్షణమే అరికట్టాలని ఈటల డిమాండ్ చేశారు. పేదల పొట్టకొట్టి చేస్తున్న ఈ అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, ఇదే తీరు కొనసాగితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి తక్షణమే ప్రత్యామ్నాయం చూపాలని, లేనిపక్షంలో బాధితుల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## నదుల అనుసంధానంతో నీటి సమస్యలు తగ్గుతాయి



**మొదటిపేజీ తరువాయి** - విజన్‌లో భాగంగా నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిశ్రమలు, పెట్టుబడులకు నీరే కీలకమని అన్నారు. రాష్ట్రంలోని జలాశయాల్లో ప్రస్తుతం 793 టీఎంసీల నీరు నిల్వ ఉందని, అందుకే ఈసారి పంటల సీజన్‌ను ముందుకు జరిపి, వచ్చే ఏడాది మే 15 నుంచే నారుమళ్లకు నీరందించేలా ప్రణాళిక రచించామని ప్రకటించారు. ఈ విషయంపై రైతులను చైతన్యవంతం చేయాలని ప్రజాప్రతినిధులకు ఆయన సూచించారు. ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తన లక్ష్యమని, దీనికోసం రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై త్వరలోనే ఒక బ్లూప్రింట్ విడుదల చేస్తామని వెల్లడించారు.

**ప్రాజెక్టులన్నీ మా హయాంలో కట్టినవే**

రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులన్నీ తమ హయాంలోనివేనని చంద్రబాబు స్పష్టం చేశారు. 2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు వచ్చాయని, తాము పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలంలో 100 టీఎంసీలు రాయలసీమకు తరలించామని వివరించారు. అందుకే ఆ ప్రాంతం నేడు రతనాల సీమగా మారుతోందన్నారు.

**వెలిగొండపై గత పాలకుల క్రెడిట్ చోరీ**

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. 30 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన ఆ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి మరో రూ.2500 కోట్లు అవసరమని, ఇప్పటికే ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు రూ.456 కోట్లతో శంకుస్థాపన చేశామని తెలిపారు. అదేవిధంగా కుప్పం కాలువలో ట్యాంకర్లతో నీళ్లు పోసి ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి డయాఫ్రాం వాల్‌ను గోదావరిలో కలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాజెక్టును మళ్లీ పరుగులు పెట్టించి పుష్కరాల కంటే ముందే పూర్తి చేస్తామన్నారు.

**ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు**

ప్రస్తుతం రాష్ట్రంలోని జలాశయాలు 793 టీఎంసీల నీటితో కళకళలాడుతున్నాయని సీఎం తెలిపారు. జల సంరక్షణ చర్యల వల్ల రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు సగటున 6 మీటర్లు పెరిగాయని, దీనివల్ల రూ.91 కోట్ల విద్యుత్ ఆదా అయిందని వివరించారు. తాను చేయని తప్పుకు 53 రోజులు జైల్లో పెట్టారని, అయినా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరివ్వాలన్న సంకల్పంతో పనిచేస్తున్నానని అన్నారు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, కొందరు కేవలం రాజకీయం కోసమే నీటి సమస్యలను సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు, పరిశ్రమలకు నీరు అందించడమే లక్ష్యంగా ముందుకెళతామని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

## జగన్ చేతకానితనం వల్లే సీమ లిఫ్ట్ ఆగింది



**మొదటిపేజీ తరువాయి** - శాసనమండలిలో రాయలసీమ ఎత్తిపోతల పథకం (రాయలసీమ లిఫ్ట్) అంశంపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే నిలిచిపోయిన ఈ ప్రాజెక్టుపై ఇప్పుడు తమను ప్రశ్నించడం ఏంటని కూటమి ప్రభుత్వ మంత్రులు వైసీపీ సభ్యులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నాలుగేళ్ల పాటు ఆగిపోయిన పనులకు సమాధానం చెప్పకుండా, ఇప్పుడు ప్రభుత్వంపై బురద చల్లడమేంటని నిలదీశారు.ఈ సందర్భంగా మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీ తీరును తీవ్రంగా ఎండగట్టారు. "రాయలసీమ లిఫ్ట్ పనులు 2020లోనే జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలతో ఆగిపోయాయి. ఈ విషయాన్ని నాటి తెలంగాణ మంత్రి హరీశ్ రావు స్వయంగా ప్రకటించారు. అలాంటప్పుడు, నాలుగేళ్లుగా అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం ఏం చేసింది? కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది మీ అసమర్థత కాదా?" అని పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ప్రాజెక్టులు కొట్టుకుపోవడానికి కారణమైన జగన్ రెడ్డి ఓ రాయలసీమ ద్రోహి అని వారు అభివర్ణించారు.తమ ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు. "రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో వైసీపీ ప్రభుత్వం సీమకు 1 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. కానీ, మేం హంద్రీనీవా పనులు పూర్తి చేసి 190 రోజుల్లోనే 44 టీఎంసీల నీటిని తరలించాం. ప్రస్తుతం రాయలసీమ ప్రాజెక్టుల్లో 366 టీఎంసీల నీటిని నిల్వ చేశాం. ఇది మా నాయకుడు చంద్రబాబు సమర్థతకు నిదర్శనం" అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 20 నెలల్లోనే రూ.8 వేల కోట్లు ఖర్చు చేసిందని, తాజా బడ్జెట్‌లో మరో రూ.10,014 కోట్లు కేటాయించిందని వివరించారు.వైసీపీ ప్రభుత్వం జీఓ 365 తెచ్చి 102 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసిందని, గోరుకల్లు, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులను పూర్తిగా విస్మరించిందని మంత్రులు ఆరోపించారు. "మీ దరిద్రపు పాలనలో, మీ అసమర్థ నాయకుడి చేతకానితనం వల్లే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోయింది. ఆ నిజాన్ని కప్పిపుచ్చి ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు ఒక యజ్ఞంలా పనిచేస్తుంటే, వైసీపీ నేతలు రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు" అని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ హయాంలో నిలిచిపోయిన పనులకు మమ్మల్ని బాధ్యులను చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని వారు హితవు పలికారు.

## సిట్ ముందు లొంగిపోయిన ముప్పిడి అవినాశ్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి** - ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏడో నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాశ్ రెడ్డి ఇవాళ విజయవాడలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట లొంగిపోయారు. ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించి, ఈ నెల 26లోగా లొంగిపోవాలని ఆదేశించిన రెండు రోజులకే ఆయన సిట్ విచారణకు హాజరయ్యారు.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, అవినాశ్ రెడ్డి కచ్చితంగా లొంగిపోయి దర్యాప్తునకు సహకరించాలని స్పష్టం చేసింది. అరెస్టు నుంచి రక్షణ కల్పించాలన్న ఆయన అభ్యర్థనను తిరస్కరించింది. అయితే, ట్రయల్ కోర్టులో రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు స్వేచ్ఛనిచ్చింది. అంతకుముందు ఏపీ హైకోర్టు ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేయడంతో అవినాశ్ రెడ్డి సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-24) ఎక్సైజ్ పాలసీని మార్చి, డిస్టిలరీల నుంచి ముడుపులు స్వీకరించడం ద్వారా సుమారు రూ.3,500 కోట్ల కుంభకోణం జరిగిందని ప్రధాన ఆరోపణ. మద్యం సరఫరాదారుల నుంచి కమీషన్ల రూపంలో వసూలు చేసిన డబ్బును అవినాశ్ రెడ్డి విదేశాలకు తరలించి మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని అభియోగాలు నమోదయ్యాయి. ఆయన దేశం విడిచి పారిపోయాడని, ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డి ఇందుకు సహకరించాడని ప్రాసిక్యూషన్ గతంలో కోర్టుకు తెలిపింది.2024లో టీడీపీ-ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కుంభకోణంపై కేసు నమోదైంది. తొలుత ఎక్సైజ్ శాఖ అధికారి ఫిర్యాదుతో సీఐడీ దర్యాప్తు ప్రారంభించగా, తర్వాత ప్రభుత్వం కేసును లోతుగా విచారించేందుకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కేసులో ఐపీసీ, అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద మంగళగిరి సీఐడీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.వైసీపీ నేతలు తమకు అనుకూలమైన నూతన మద్యం పాలసీని ప్రోత్సహించి, కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టి, డిస్టిలరీ కంపెనీల నుంచి ముడుపులు స్వీకరించారని, తద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం కలిగించారని సిట్ దర్యాప్తులో తేలినట్లు సమాచారం. ఈ కేసులో పలువురు ఎంపీలు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, డిస్టిలరీ కంపెనీల యజమానులను కూడా సిట్ నిందితులుగా చేర్చింది. అవినాశ్ రెడ్డి లొంగుబాటుతో ఈ కేసు దర్యాప్తు మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉంది.

## భారత్-ఇజ్రాయెల్ మధ్య కీలక ఒప్పందాలు

**మొదటిపేజీ తరువాయి** - మధ్య పలు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) జరిగాయి. కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో సహకారాన్ని వేగవంతం చేసేందుకు 'క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ పార్ట్‌నర్‌షిప్' ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలను వినియోగించేందుకు ఒప్పందం కుదరడం సంతోషంగా ఉందన్నారు.వ్యవసాయ రంగంలో సహకారానికి సుదీర్ఘ చరిత్ర ఉందని, దీన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. ఇజ్రాయెల్ సహకారంతో భారత్‌లో ఏర్పాటు చేసిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ విజయవంతం కావడంతో, వాటి సంఖ్యను 100కు పెంచనున్నట్లు వెల్లడించారు. త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి తుది రూపు ఇస్తామని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై ఇరు దేశాల వైఖరి స్పష్టంగా ఉందని, దానికి ప్రపంచంలో చోటు లేదని మోదీ స్పష్టం చేశారు. గాజా శాంతి ప్రణాళిక ద్వారా శాంతికి మార్గం ఏర్పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇచ్చిందని పునరుద్ఘాటించారు. తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ ఇజ్రాయెల్ చారిత్రక గడ్డపై అడుగుపెట్టడం గర్వంగా, భావోద్వేగంగా ఉందని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ 'క్నెస్సెట్'లో ప్రసంగించే అవకాశం కల్పించినందుకు, స్పీకర్ మెడల్‌తో సత్కరించినందుకు నెతన్యాహుకు, ఇజ్రాయెల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

**మోదీ పర్యటన చిన్నదే అయినా అద్భుతం: నెతన్యాహు ప్రశంసలు**

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన చిన్నదే అయినప్పటికీ, అది అసాధారణంగా ఫలవంతమైందని, హృదయాలను కదిలించిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. గురువారం జెరూసలేంలో ఇరు నేతల మధ్య చర్చల అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."ఇది ఒక అద్భుతమైన పర్యటన. పర్యటన ముగింపు కూడా అంతే అద్భుతంగా ఉంది. నిన్న ఇజ్రాయెల్ పార్లమెంట్ 'నెస్సెట్'లో మోదీ చేసిన ప్రసంగం అందరి కళ్లను చెమర్చేలా చేసింది" అని నెతన్యాహు ప్రశంసించారు. ఇరు దేశాల్లోని ప్రతిభావంతుల మధ్య సహకారం గురించి చర్చించామని, వాటిని నిర్దిష్ట ప్రణాళికలుగా మారుస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా భారత్‌లో ప్రభుత్వ స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు. ఇది ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం చాలా సమర్థవంతంగా పనిచేస్తోందని నెతన్యాహు కితాబిచ్చారు. "ఆవిష్కరణలను అందిపుచ్చుకున్న వారికే భవిష్యత్తు ఉంటుంది. భారత్, ఇజ్రాయెల్ గర్వించదగిన ప్రాచీన నాగరికతలు. భవిష్యత్తును అందిపుచ్చుకోవడానికి మేం నిశ్చయించుకున్నాం. కలిసికట్టుగా మరింత అభివృద్ధి సాధించగలం" అని అన్నారు. ప్రెసిషన్ అగ్రికల్చర్, ప్రెసిషన్ ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో కలిసి పనిచేయడం ద్వారా ప్రతి ఒక్కరి సామర్థ్యాన్ని వెలికితీయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం బుధవారం ఇజ్రాయెల్ చేరుకున్న ప్రధాని మోదీకి నెతన్యాహు దంపతులు ఘన స్వాగతం పలికారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

## తెలంగాణ ప్రజలు ఆధిపత్యాన్ని స్వీకరించరు

**మొదటిపేజీ తరువాయి** - సర్వీస్ ఉద్యోగులు ఉన్నారు.

**టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం :** స్వాతంత్ర్యానంతరం నల్గొండ పార్లమెంటు నుంచి రావి నారాయణరెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచారని అన్నారు. బూర్గుల రామకృష్ణరావు, పీవీ తెలంగాణ నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారన్నారు. గ్రూప్-1 పరీక్షలను నిర్వహించి నియామక పత్రాలను అందిస్తున్నామన్న సీఎం ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో అమ్మకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టామన్నారు. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు అభ్యర్థుల తరపున పోరాటం చేశామని గుర్తుచేశారు. కోర్టుల్లో వాదనలు బలంగా వినిపించామన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను కుటుంబసభ్యులుగా భావిస్తుందన్నారు.

**న్యాయస్థానాల్లో లిటిగేషన్ పెట్టారు :** బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించామని, అన్ని జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులనే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోందని, వారి ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని చెప్పారు. ఉద్యోగులే తమ కళ్లు, తమ ప్రతినిధులని కొనియాడారు. తాము ఎన్ని పాలసీలు చేసినా దానిని అమలులో ఉద్యోగులే చాలా ముఖ్యమన్నారు.

**ఇదొక ఎమోషన్ :** మెకానికల్‌గా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులను కలవటానికి రాలేదన్న సీఎం ఇదొక భావోద్వేగమని తెలిపారు. చిత్తశుద్ధితో పని చేసి గ్రూప్-1 అధికారులు ఐఏఎస్‌లుగా ఎంపిక కావాలని చెప్పారు. ఇందులో నుంచి కొద్దిమందే ఐఏఎస్ ఐపీఎస్‌లుగా అవుతారని మీపై ఉన్న బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులను ఉద్దేశించి మన మూలాలు, నేపథ్యం గుర్తుపెట్టుకుని ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

**మరో ఆరు నెలల్లో హైదరాబాద్‌కు హార్వర్డ్ :** ముందుగా నిరుద్యోగుల నుంచి ఉద్యోగులుగా మారిన వారందరూ ఇప్పుడు తల్లిదండ్రులను మంచిగా చూసుకోకపోతే విఫలంగానే భావిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తల్లిదండ్రులను చూసుకోకపోతే వారి జీతాల నుంచి 10 నుంచి 15 శాతం కోత విధించే పాలసీ రాబోయే అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు. ఈ మధ్య తాను కూడా హర్వర్డ్ యూనివర్సిటీలో స్టూడెంట్‌గా వెళ్లానన్న సీఎం ఎంసీహెచ్ఆర్డీ హార్వర్డ్ మధ్య ఎంవోయూ చేస్తానని ప్రకటించారు. మరో ఆరు నెలల్లో హార్వర్డ్ యూనివర్సిటీ ఎంసీహెచ్ఆర్డీకి రాబోతుందన్నారు. హార్వర్డ్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టిస్తాం



**మొదటిపేజీ తరువాయి** - ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూదాన్ భూ బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ... శత్రుదేశంపై దండయాత్రకు వెళ్లినట్లు 4000 మంది పోలీసుల పహారాలో పేదల ఇళ్లను కూల్చివేయడం ఇందిరమ్మ రాజ్యమా? అని నిలదీశారు. బాధితులకు అండగా ఉంటామని, బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తనదని ఆయన భరోసా ఇచ్చారు.ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులే ఈ అక్రమాలకు సూత్రధారులని కేటీఆర్ ఆరోపించారు. సుమారు 60 ఎకరాల విలువైన భూదాన్ భూములపై మంత్రుల కన్ను పడిందని, వారి అక్రమ సంపాదన కోసమే పేదలను రోడ్డున పడేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎలాంటి తప్పు చేయకపోతే ముగ్గురు మంత్రులు నేరుగా ఇక్కడికి వచ్చి బాధితులకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఏ తప్పు జరగనప్పుడు ఆర్డీవోను ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించిన ఆయన, ఒక అధికారిని బలిపశువు చేసి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని విమర్శించారు.పేదల ఉసురు తగిలి తీరుతుందని, అధికారులను అడ్డం పెట్టుకుని ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మంత్రుల వైఖరిని అసెంబ్లీలోనూ, కౌన్సిల్‌లోనూ ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు. పట్టాలు సక్రమంగా ఉన్నా, కేవలం కాంగ్రెస్ నేతల వంకర బుద్ధితోనే ఈ దాడులు జరిగాయని ధ్వజమెత్తారు. "ఒకప్పుడు దేశంలో ఒరిజినల్ గాంధీలు ఉండేవారు, ఇప్పుడు డూప్లికేట్ గాంధీలు తయారయ్యారు" అంటూ ఎద్దేవా చేశారు. పేదల ఇళ్లు కూల్చిన పాపం మంత్రులను విడిచిపెట్టదని అన్నారు.

## మంథనిలో జరిగే గరికిపాటి ప్రవచనాలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు





**పెద్దపల్లి, మంథని,ఫిబ్రవరి 26 (వార్త సంధ్య) :** మంత్రపురి ధర్మ ప్రచార సమితి ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయంలో మణికంఠ కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శకుంతల ప్రవచనాలలో సహస్రవధాని పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహారావు పాల్గొన్నారు. మంథని ప్రాంతానికి వచ్చిన వారిని బుధవారం శాలువాతో ఘనంగా సత్కరించిన రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వారు నిర్భయంగా ముక్కుసూటియా ధర్మ శాస్త్రాలను మంచి ప్రవచనాలు చెప్పే వ్యక్తి డాక్టర్ గరికిపాటి.మంథని లో అనేక దేవాలయాలు ఉన్నాయని వాటికి దుపదీప నైవేద్యాలను పాటు మంత్ర ఉచ్చరణకు, వేయి పడగలు సంబంధించినటువంటి పీవీ నరసింహారావు కూడా ఇదే ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఈ ప్రాంతంలో పెద్దలు అందరు చేసే మంత్ర ఉచ్చరణ చేస్తున్నారని అన్నారు.మే మాసంలో జరిగే అంత పుష్కరాల్లో పాల్గొనాలని శ్రీధర్ బాబు కోరారు. నన్ను గాని మా నాన్న ని గాని గుర్తు చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈరోజు ఈ ప్రాంత ప్రజలందరికీ తరపున ఈ ప్రాంతానికి విచ్చేసినటువంటి గరికిపాటి నరసింహారావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మంథని ప్రాంతంలో ఉన్న ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారన్నారు.



## రామగుండం మేయర్‌గా మహంకాళి స్వామి పదవీ బాధ్యతల స్వీకారణ

**కార్యక్రమములో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26 (వార్త సంధ్య) :** రామగుండం నగర పాలక కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా మహంకాళి స్వామి పదవి బాధ్యతలు స్వీకరించారు. మహంకాళి స్వామి ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానిక రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి మేయర్ మహంకాళి స్వామి కి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు.

## మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసిన లబ్ధిదారులు

**అర్హులైన ప్రతి పేదోడికి సంక్షేమ ఫలాలు అందించి మేలు చేయడమే ప్రజా ప్రభుత్వం కార్యాచరణ**



**పెద్దపల్లి, మంథని, ఫిబ్రవరి 26 (వార్త సంధ్య) :** మంథని నియోజకవర్గానికి ఎక్కువ మొత్తంలో అర్హులైన ప్రజలకు అభివృద్ధి,నిధులు,సంక్షేమ ఫలాలు అందించాలని దృడ సంకల్పంతో తెలంగాణ ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆశీస్సులు, ప్రత్యేకమైన దృష్టితో పేదోడి సొంతింటి కలను నిజం చేయాలనే సంకల్పంతో వారు పని చేస్తున్నారని,ఆ కార్యాచరణ భాగంలో మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు కూచిరాజుపల్లి లో కామనీ భాగ్య, కొమురయ్య కు నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంథని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి చేతుల మీదుగా గురువారం నూతన ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి సత్తయ్య,కామణి రమేష్,మిట్టపల్లి కిషోర్,మాదేశి పద్మ,అంబటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## 103 కిలోల బరువున్నా మహిళకు విజయవంతమైన శస్త్ర చికిత్స




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 26 వార్త సంధ్య) :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలానికి చెందిన ఒక 45 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపు నొప్పి మరియు తీవ్ర రక్తస్రావం తో బాధ పడుతూ ముత్తారం మాజీ జడ్పీటీసీ ని సంప్రదించగా, వారు ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు కి విషయం తెలియ పరచారు. మినిస్టర్ సూచనల మేరకు సదరు పేషెంట్ ను డా శ్రీధర్ డిసిఎచ్ఎస్ పెద్దపల్లి మాతాశిశు ఆసుపత్రి లో అడ్మిట్ చేశారు. ఈ పేషెంట్ కి గర్భ కోశం లో ప్రాబ్లం ఉందని గుర్తించి ,అవసరం ఉన్న పరీక్షలు అన్ని నిర్వహించారు. ఈ పేషెంట్ 103 కిలోల బరువు కలిగి ఉంది ,ఇది చాలా కష్టతరమైన ఆపరేషన్ అయిన కూడా అత్యంత నైపుణ్యం ,అనుభవం ఉన్న డా. బి.శ్రీనివాస్ ని హైదరాబాద్ నుంచి పిలిపించి గురువారం ఆ మహిళకు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించారు. తరచూ గా హై రిస్క్ ఆపరేషన్స్ నిర్వహించడం లో ముందున్న వైద్యులను మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. అలాగే పెద్దపల్లి ఆసుపత్రి లో అందుతున్న సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు

## పిల్లల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**శక్తి కార్యక్రమం పై సంబంధిత ఉపాధ్యాయులు, అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26( వార్త సంధ్య ) :** పిల్లల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శక్తి కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థులకు మధ్య మంచి కనెక్షన్ ఏర్పడాలని చేపట్టిన శక్తి కార్యక్రమం మంచి ఫలితాలు అందించిందని అన్నారు. శక్తి కార్యక్రమం అమలు వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, వారి విద్యా ప్రమాణాలు కూడా మెరుగ్గా అయ్యాయని కలెక్టర్ తెలిపారు.



భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ మరిన్ని మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.పాఠాలు బోధించడమే కాకుండా పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రేమ చూపెడితే మంచి కనెక్టివిటీ ఏర్పడుతుందని, దీని కారణంగా విద్యార్థులు మంచి స్థాయికి ఎదిగేందుకు మనం మార్గదర్శకం చూపే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో చేపట్టిన శక్తి కార్యక్రమం జిల్లాలో విజయవంతమైందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పిఎం. షేక్ ,జిసిడిఓ కవిత,మండల విద్యా ధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరులో వర్గాలకతీత అభివృద్ధి

**నిరుద్యోగ యువతకు చేయూతగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం- ఎమ్మెల్యే కొలికపూడి**



**తిరువూరు ఫిబ్రవరి 26 (వార్తసంధ్య ) :** తిరువూరులో సేవలే లక్ష్యం నిరుద్యోగుల కోసం ప్రత్యేక దృష్టి, రేపు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు స్పష్టీకరణ తిరువూరు: "ఎన్ని అవాంతరాలు ఎదురైనా నా నియోజకవర్గం నాకు ప్రాణం. వర్గాలుగా విడిపోయినా నేను చేసే కార్యక్రమాలు ఆగవు" అని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. రాజకీయ విభేదాలు, వర్గాల విమర్శలు ఉన్నప్పటికీ ప్రజాసేవే తన లక్ష్యమని ఆయన తెలిపారు. "నన్ను ఎన్ని రకాలుగా మభ్య పెట్టారో నాకు తెలుసు. కానీ నేను ఒక్క వర్గానికి కాపు కాసే వ్యక్తిని కాదు. నేను అందరివాడిని. ముఖ్యంగా దళితులు, అట్టడుగు వర్గాలు, నిరుద్యోగ యువతపై నా ప్రత్యేక దృష్టి ఉంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టుకుని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థానికంగా పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థలతో చర్చలు జరిపి ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో మార్చి 8 న తిరువూరులో ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యువతకు ఆధునిక నైపుణ్యాలపై శిక్షణ, స్వయం ఉపాధి మార్గాలపై అవగాహన, అలాగే వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలపై మార్గదర్శకత్వం అందించనున్నట్లు వివరించారు. కంప్యూటర్ నైపుణ్యాలు, టెక్నికల్ ట్రైనింగ్, చిన్నతరహా వ్యాపారాల నిర్వహణ వంటి అంశాలపై నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు. వర్గాలుగా విడిపోయినా అభివృద్ధి కార్యక్రమాలు ఆగవని, రోడ్లు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు నిరంతరం కొనసాగుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "ఇప్పటివరకు తప్పు చేయలేదు, ఇకపై కూడా చేయను. ప్రజల విశ్వాసమే నాకు బలం" అని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్ అభివృద్ధి లక్ష్యంగా తీసుకుని ప్రతి వర్గాన్ని సమానంగా చూడటం తన బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.

**-సిరికొండ నాగేశ్వరరావు (అభి) రిపోర్టర్, తిరువూరు**

# ప్రపంచాన్ని చూడకముందే పసిపాప ప్రాణం తీసిన కులవివక్ష

**పసిపాప మృతిపై మేధావులు..పాలకులు ఎందుకు స్పందిస్తలేరు**

**పసిపాప మృతికి కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలే**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**




**పెద్దపల్లి, మంథని, ఫిబ్రవరి 26 (వార్త సంధ్య) :** కులాలకు సృష్టికర్త కాంగ్రెస్ పార్టీ అని దేశంలో కులాలను పుట్టించిన ఆ పార్టీ మనుషులను మనుషులుగా చూడటం లేదని మంథని మాజీఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. నాగకర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న దేవాలయంలో దర్శనానికి వెళ్లిన చాకలి కులానికి చెందిన కుటుంబంపై కులవివక్షతో దాడి చేసి రెండు నెలల పసిగుడ్డు మృతికి కారకులైన వారిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించాలనే డిమాండ్ తో గురువారం మంథని పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు మౌన ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మౌనిక దంపతుల కూతురు బేబీ మౌనిక ప్రపంచాన్ని చూడకముందే కులవివక్ష ఆ పసిపాప ప్రాణం తీసిందన్నారు. ఈ ఘటన మనం ఏ దశాబ్దంలో ఉన్నామో అర్థం కావడం లేదని, ఇంకా అనాగరికతలోనే ఉన్నామా అనే ఆలోచన కలుగుతుందని ఆయన వాపోయారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అప్పుడు తన నైజాన్ని చూపుతుందని, ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయన్నారు. 1991 చుండూరులో కులాలకు కులాలకు మధ్య జరిగిన తగువులాటలో దళితులు చనిపోయారని, తాజాగా నల్గొండ జిల్లాలో రాజేష్ అనే యువకుడు లాకప్ డెత్‌లో చనిపోతే అక్కడ ఎస్‌హెచ్‌ఓగా ఉన్న ఓసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని రక్షిస్తూ సంఘటనకు బాధ్యుడిని చేస్తూ బీసీ సామాజిక వర్గానికి చెందిన సీఐని సస్పెండ్ చేశారని ఆయన వివరించారు. ఓసీలను రక్షిస్తూ బీసీ,ఎస్సీ ఎస్టీలను ఇబ్బందులకు ఎలా గురి చేస్తున్నారో నల్గొండ జిల్లాలో జరిగిన సంఘటనే అర్థం అవుతుందన్నారు. మంథని ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే ఎవరు చనిపోయినా తన కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగ కన్నా బాధపడ్డారని, ఏడ్చి కమలహాసన్‌ను మించి వ్యవహరించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 24నెలలో 48మందిచనిపోయారని వారికి కనీసం పరిహారం అడుగడానికి అవకాశం లేకుండా పోలీసులు మార్చురీ పడేస్తున్నారని, రక్తం కనబడకుండా సర్ఫ్ వేసి కడిగి ఆనవాళ్లు లేకుండా మంథని ఎమ్మెల్యే ఘనకీర్తి సాధించాడన్నారు. కులాలను పుట్టించిన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా కులాల మధ్య వైశమ్యాలను లేపడం అవమానపర్చడం సాధారణమైందన్నారు. సీఎంగా హోం మినిస్టర్‌గా ఉన్న రేవంత్‌రెడ్డి ఈ సంఘటనపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రత్యక్షంగా ఉన్న ఎనిమిది మందిని అరెస్ట్ చేయకుండా కాపాడటం, చనిపోయిన వారి కుటుంబంపై కేసులు పెట్టించడం,వాళ్లకు వాళ్లే గలాటా సృష్టించి మళ్లీ దానిని బాధితులను బాధ్యులను చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర నలుమూలలో ఇలాంటి ఘటనలే జరుగుతాన్నాయని, పోలీసులు పూర్తిగా కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పనిచేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బారత రాజ్యాంగాన్ని అంబేద్కర్‌ను ఏనాడు గౌరవించలేదు అవమానస్తూనే ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో దేశంలో ఉన్న మేధావులుగా చెలామణి అవుతు కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతున్న వాళ్లు ఇలాంటి ఘటనలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రెండు నెలల పసిపాప చనిపోతే ఎందుకు మాట్లాడటంలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. రజక బిడ్డ ఎస్సీ సామాజికవర్గానికి చెందిన అమ్మాయిని పెండ్లి చేసుకుని ఆదర్శంగా నిలిస్తే కాంగ్రెస్ పార్టీకి కండ్లు మండాయన్నారు. రాజ్యాంగం పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ కులాలు అంటే తెలియని అన్నాడని, ఇలాంటి సంఘటనలపై స్పందించాలని ఆయన హితవు పలికారు. పసిపాప మృతిలో బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు అభివృద్ధికి అంకితభావ నాయకుడు

**ఎన్టీఆర్ జిల్లా రాజకీయాల్లో ప్రత్యేక స్థానం**

**తిరువూరు ఫిబ్రవరి 26 ( వార్తసంధ్య ) :** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గారు అభివృద్ధి లో ముందంజలో నిలుస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే శైలితో, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించే విధానంతో ఆయన తన నియోజకవర్గ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. "నియోజకవర్గమే నా కుటుంబం" అనే భావనతో ఆయన చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తిరువూరులో మార్పుకు నాంది పలుకుతున్నాయి.మౌలిక వసతుల అభివృద్ధి గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి తిరువూరు పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి పైపులైన్ల ఏర్పాటు వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పల్లెల్లో మురుగు సమస్యలు తగ్గేలా శాశ్వత పరిష్కారాలు తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామీణ రహదారుల అభివృద్ధితో రవాణా సౌకర్యం మెరుగుపడి, రైతులకు తమ పంటలను మార్కెట్‌కు తరలించడంలో సౌలభ్యం కలుగుతోంది.తాగునీరు & సాగునీరు రైతుకు బలమైన తోడ్పాటు వ్యవసాయం ప్రధాన వృత్తిగా ఉన్న తిరువూరులో సాగునీటి సదుపాయాల మెరుగుదలపై ఎమ్మెల్యే గారు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. చెరువుల పునరుద్ధరణ, కాలువల శుభ్రత, బోర్‌వెల్ మరమ్మతులు వంటి పనులు చేపట్టి రైతులకు సహకారం అందిస్తున్నారు. తాగునీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాత్కాలిక పరిష్కారం కల్పించడమే కాకుండా, శాశ్వత నీటి ప్రాజెక్టులపై కృషి చేస్తున్నారు.విద్యా రంగానికి ప్రాధాన్యం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం, అదనపు గదుల నిర్మాణం, శానిటేషన్ సదుపాయాల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పుస్తకాలు, యూనిఫామ్‌లు అందించడంలో కూడా సహకారం అందిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అనే నమ్మకంతో విద్యా రంగాన్ని బలోపేతం చేస్తున్నారు.ఆరోగ్య సేవలు ప్రజల దగ్గరికి వైద్యం ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది కొరతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, అవసరమైన పరికరాల సమీకరణకు కృషి చేయడం వంటి చర్యలు చేపడుతున్నారు. గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించేందుకు ప్రోత్సహిస్తున్నారు. పేదలకు ఉచిత వైద్య సహాయం అందేలా పలు సేవా కార్యక్రమాలకు మద్దతు



ఇస్తున్నారు.మహిళా సాధికారత & యువతకు అవకాశాలు స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, యువతకు నైపుణ్యాభివృద్ధి (ాఎఅశ్రీశ్రీ ణవజవశ్రీశీజూఎవత్) కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపడుతున్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గదర్శక శిబిరాలు, ట్రైనింగ్ ప్రోగ్రాములు నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు. క్రీడలు & సాంస్కృతిక ప్రోత్సాహం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు క్రీడా పోటీలు, స్థానిక క్రీడా మైదానాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామీణ స్థాయిలో సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తూ, యువత ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రజలతో అనుబంధం అందుబాటులో ఉన్న నాయకత్వం ఎప్పుడు ఏ సమస్య వచ్చినా స్పందించే నాయకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. ప్రజా దర్శనాలు, గ్రామ సందర్శనలు నిర్వహిస్తూ సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార మార్గాలను చూపుతున్నారు. వర్గ రాజకీయాలకు దూరంగా ఉండి, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారు.భవిష్యత్ లక్ష్యం ఆదర్శ నియోజకవర్గంగా తిరువూరు తిరువూరును అభివృద్ధి పరంగా ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నది కొలికపూడి శ్రీనివాసరావు గారి సంకల్పం. మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, ఉపాధి రంగాల్లో సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ఆయన చేస్తున్న కృషి తిరువూరుకు ఒక కొత్త దిశను చూపుతోంది. అభివృద్ధి పథంలో తిరువూరు మరింత ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## దుర్గంధభరితంగా మారిన తిరువూరు బస్ స్టేషన్ ప్రయాణికుల ఆవేదన



**తిరువూరు ఫిబ్రవరి 26 (వార్తసంధ్య ) :** ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు బస్ స్టేషన్ పరిసరాలు దుర్గంధభరితంగా మారాయి. నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ఈ బస్ స్టేషన్ ఆవరణలో మరుగుదొడ్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉండటంతో తీవ్ర అసౌకర్యం నెలకొంది.మరుగుదొడ్లలోని నీరు, మలమూత్రాలు బయటికి పొంగి రావడం వల్ల బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. ప్రయాణికులు, దుకాణదారులు, స్థానిక ప్రజలు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సెప్టిక్ ట్యాంకులు సమయానుకూలంగా శుభ్రపరచకపోవడం, సరైన పారిశుధ్య చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపిస్తున్నారు. పలుమార్లు సంబంధిత ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మరుగుదొడ్లను శుభ్రపరచి, సెప్టిక్ ట్యాంకులను ఖాళీ చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని ప్రయాణికులు మరియు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఫేర్వెల్ పార్టీ, వార్షిక స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దుల శ్రీను బాబు



**పెద్దపల్లి, మంథని ,ఫిబ్రవరి 26 (వార్త సంధ్య) :** మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం కేంద్రంలోని గారేపల్లి లో ఉన్న వివేకానంద హై స్కూల్ లో నిర్వహించిన ఫేర్వెల్ పార్టీ మరియు వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో దుద్దిళ్ళ శ్రీను బాబు గురువారం పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు విద్యార్థులు నిర్వహించిన ఆకట్టుకునే మార్చ్ పాస్ట్‌కు ఆయన సెల్యూట్ స్వీకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత ముఖ్యమైన దశ అని, క్రమశిక్షణతో పాటు క్రీడాస్ఫూర్తి కూడా వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు.స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఫేర్వెల్ పార్టీ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు భవిష్యత్తు చదువుల్లో విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కుమ్మర్ల స్థలాన్ని ఆక్రమిస్తున్న గుడి చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి.జిల్లా కన్వీనర్ బిక్షపతి



**నార్కెట్పల్లి: ఫిబ్రవరి– 26 (వార్త సంధ్య) :** నార్కట్పల్లి మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న సర్వే నంబర్ 591లోని ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం అన్ని కులాల కమ్యూనిటీ హాల్స్ మరియు దేవాలయాల నిర్మాణం కోసం కేటాయించిన విషయం తెలిసిందే. అదే క్రమంలో మూడు సంవత్సరాల క్రితం నార్కట్పల్లి మండలానికి చెందిన కుమ్మర కులానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శ్రీ అయ్యప్ప గుడి వెనుక ఉన్న స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది.అయితే మండలంలోని కుమ్మర్లు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రయత్నాలు ప్రారంభించగానే,అయ్యప్ప గుడి చైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికే గుడికి మూడు వైపులా ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, ప్రస్తుతం కుమ్మర్లకు కేటాయించిన స్థలాన్ని కూడా స్వాధీనం చేసుకునే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు.ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి న్యాయం చేయాలని స్థానిక తహాశీల్దార్ మరియు పై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మనగోటి వెంకన్న, మండల శాఖ అధ్యక్షులు మిడిదొడ్డి రాజు,పట్టణ శాఖ అధ్యక్షులు రాధారపు దేవయ్య, మండల కమిటీ సభ్యులు బొడ్డుపల్లి శంకర్,బొడ్డుపల్లి వెంకటేష్,రాధారపు యాదగిరి,మిడిదొడ్డి లింగస్వామి,కొడిమాల చిరంజీవి, చేతరాజు సత్తయ్య,సిలువేరు పరమేశ్, పోతుగంటి యాదయ్య,కొడిమాల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సన్నిధిలో తంగడపల్లి సుధీర్ రెడ్డి కుటుంబం సమాజ అభివృద్ధికి దైవ ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక పూజలు

### కుటుంబ సమేతంగా శ్రీవారి దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహణ



**చేవెళ్ల,ఫిబ్రవరి 26 ( వార్త సంధ్య ) :** రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామానికి చెందిన, గొల్లగూడెం సుధీర్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని భక్తి పరవశంలో మునిగిపోయారు. ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఆలయ ఆచార వ్యవహారాల ప్రకారం తీర్థ ప్రసాదాలు స్వీకరించి, క్షేమ కాంక్షలతో భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా తంగడపల్లి గ్రామానికి చెందిన గొల్ల గూడెం సుధీర్ రెడ్డి మాట్లా డుతూ ప్రజలందరూ ఆయురా రోగ్యా లతో, సుఖశాంతులతో జీవించా లని, ప్రతి ఇంటా శ్రేయోభివృద్ధి నెలవాలని స్వామివారిని వేడుకున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, దైవ ఆశీస్సులు మరియు ప్రజల మద్దతు ఉంటే సమాజ అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, శాంతి నెలకొనాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు. తిరుమల యాత్రలో భాగంగా ఆలయ పరిసరాల్లోని పుణ్యక్షేత్రాలను దర్శించుకున్న తంగడపల్లి గొల్లగూడెం సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు, ఆధ్యాత్మిక వాతావరణంలో కొంత సమయం గడిపారు. భక్తులతో కలిసి గోవింద నామస్మరణలో పాల్గొని, స్వామివారి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం బాగిరెడ్డి భరతమ్మ సుధీర్ సాత్విక విహాన్యా రెడ్డి విహాన్షికా రెడ్డి గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు తరలితులు పాల్గొన్నారు

# అగ్రశ్రేణి లాజిస్టిక్ హబ్ గా తెలంగాణ...

**2047 నాటికి ఈ రంగంలో తిరుగులేని శక్తిగా రాష్ట్రం**

**ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం' అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు**

**'ట్రాన్స్ పోర్ట్ లాజిస్టిక్ ఇండియా 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు**






**పెద్దపల్లి, మంథని, ఫిబ్రవరి 26(వార్త సంధ్య ) :** తెలంగాణను దేశంలోని అగ్రశ్రేణి లాజిస్టిక్ హబ్ లల్లో ఒకటిగా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఆ దిశగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ ఇంటిగ్రేషన్, పాలసీ అండ్ రెగ్యులేటరీ ఫెసిలిటేషన్, సస్టైనబిలిటీ అండ్ గ్రీన్ లాజిస్టిక్స్, స్కిల్ డెవలెప్ మెంట్ అండ్ ఇన్నోవేషన్ తో కూడిన 'ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం' అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ముంబై లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ లో 'మెస్సే ముంచెన్ ఇండియా(మెస్సే ముంచెన్ జర్మనీ అనుబంధ సంస్థ)' నిర్వహిస్తోన్న 'ట్రాన్స్ పోర్ట్ లాజిస్టిక్ ఇండియా 2026' సదస్సులో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..దేశ ఆర్థిక గమనాన్ని నిర్దేశించే కీలక రంగాల్లో ప్రధానమైన 'లాజిస్టిక్ రంగం'లో 2047 నాటికి తెలంగాణను తిరుగులేని శక్తిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. భౌగోళిక విస్తీర్ణంలో పదకొండు, జనాభాలో పన్నెండో స్థానంలో ఉన్న తెలంగాణ వాటా దేశ జీడీపీలో ప్రస్తుతం 5 శాతంగా ఉందన్నారు. దీనిని 2047 నాటికి 10 శాతానికి పెంచాలనే సంకల్పంతోనే 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ కు శ్రీకారం చుట్టామన్నారు. 3 ట్రిలియన్ డాలర్లకు తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చేర్చాలనే లక్ష్య సాధనలో లాజిస్టిక్ రంగానిదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసుల పునర్నిర్మాణం, ఏఐ ఆధారిత ఇంటెలిజెంట్ లాజిస్టిక్స్, సస్టైనబిలిటీ అనే మూడు ప్రధాన మార్పులు లాజిస్టిక్స్ రంగాన్ని సమూలంగా మార్చేస్తున్నాయన్నారు. ఇలాంటి తరుణంలో భౌగోళికంగా మనకున్న అనుకూలతలను 'డిజైన్ అడ్వాంటేజ్'గా మార్చుకుని సత్తా చాటేలా ముందుకెళు_న్నామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో ఫేజ్ 2, కొత్త ఎయిర్ పోర్టులు, డ్రై పోర్టు, తెలంగాణ లాజిస్టిక్స్ పాలసీ 2.0, లాజిస్టిక్ హబ్స్ తదితర ప్రాజెక్టులు ఈ రంగంలో రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా మార్చుతాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, ఇతర భాగస్వామ్య పక్షాల సహకారంతో లాజిస్టిక్స్ రంగానికి అవసరమైన రెడీ టూ వర్క్ ఫోర్స్ ను తయారు చేస్తున్నామని పునరుద్ఘాటించారు. కేవలం వస్తువులను ఉత్పత్తి చేయడమే కాకుండా, వాటిని ప్రపంచం ఊహించని వేగంతో డెలివరీ చేసి 'లాజిస్టిక్ పవర్ హౌస్'గా ఎదిగే సత్తా తెలంగాణకు ఉందని స్పష్టం చేశారు. మల్టీ మోడల్, రైల్ లింక్డ్ అసెట్స్, ఎయిర్ కార్గో, కోల్డ్ చైన్, గ్రేడ్ ఏ వేర్ హౌజింగ్, ఆటోమేషన్, డిజిటల్ ప్లాట్ ఫామ్స్, గ్రీన్ మొబిలిటీ తదితర కేటగిరీల్లో పెట్టుబడులు పెట్టి 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం కావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. వేగవంతమైన అనుమతులు, పారదర్శకమైన పాలసీలు, ప్రోత్సాహకర విధానాలతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## అగ్రకుల దురహంకారం నశించాలి

### పసికందు హత్య దుండగులకు ఉరిశిక్ష విధించాలి



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 26 (వార్త సంధ్య):** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో గురువారం నాడు భద్రాద్రి జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మర గ్రామంలో బీసీ కుటుంబానికి చెందిన రెండు నెలల పసికందు బేబీ మౌనికను కాలితో తన్ని చంపిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పాల్గొన్న దుండగులపై వెంటనే మర్డర్ కేసు నమోదు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. నిందితులకు కఠినమైన శిక్ష విధించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అగ్రకుల దురహంకారం పెరుగుతోందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై దాడులు, హత్యలు, అన్యాయాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇలాంటి ఘటనలు ఆగాలంటే భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించి బహుజనులు అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. అగ్రకుల ఆధిపత్యానికి చెక్ పెట్టి బహుజన రాజ్యం స్థాపించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేసుపాక కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి యాసం సిద్ధార్థ పూలే, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు మరెల్లి విజయ్ కుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జీలు కురిమెల్ల శంకర్, కొల్లాపూడి ప్రవీణ్ కుమార్, జిల్లా ఈసీ సభ్యులు గద్దల బాబురావు, పాక వెంకటేశ్వర్లు, కొండా చరణ్, బొమ్మెర రాంబాబు, ఇనగంటి సంపత్, చెన్నం మోహన్, కాల్వ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం

### 1 కోటి 45 లక్షల చెక్కులు పంపిణీ బిఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 25: (వార్త సంధ్య):** రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా లోటులో ఉన్నా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు.టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని స్థానిక రైతు వేదిక నందు స్థానిక ఎమ్మార్వో వీరభద్రం అధ్యక్షతన జరిగిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిధారులకు చెక్కులు పంపిణి చేసిన శాసన సభ్యులు కోరం కనకయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలుతో పాటు,అన్ని రంగాల పురోగతి దిశగా పయనం పయనిస్తున్నామన్నారు. టేకులపల్లి లో ప్రజా ప్రభుత్వం రోడ్లు,బ్రిడ్జ్ లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. పేదల కోసం ఆలోచన చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీని వారు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు అర్హులందరికి ఇస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వ పనితీరుకు సర్పంచ్ ఎన్నికలు,మున్సిపాలిటి ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ఒక కోటి 45 లక్షల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భుక్యా దేవా నాయక్,నాయకులు ఇది గణేష్,సర్దార్ , మోకాళ్ళ పోషాల్, రవి, బుర్ర ధర్మయ్య గౌడ్, వల్లాల కృష్ణ గౌడ్, మధు రెడ్డి, మండలంలోని పలు గ్రామల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## డాక్టర్ రవలీస్ స్కిన్ అవెన్యూ ని ప్రారంభించిన నటుడు గౌతమ్ కృష్ణ



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 26:** స్థానిక ప్రజలకు నాణ్యమైన చర్మ, జుట్టు వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో డాక్టర్ రవలీస్ స్కిన్ అవెన్యూ' నూతన బ్రాంచ్‌ను చైతన్యపురిలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, యాక్టర్ గౌతమ్ కృష్ణ హాజరై నిర్వాహకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి క్లినిక్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఆధునిక వైద్యసదుపాయాలు తమ ప్రాంతంలోనే అందుబాటులోకి రావడం ఆనందదాయకమని అన్నారు. చర్మం, జుట్టు సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో నిపుణులైన వైద్యుల సేవలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజలు చిన్నచిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో నాణ్యమైన వైద్యసేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ప్రముఖులు, అభిమానులు పాల్గొని డాక్టర్ రవలి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. క్లినిక్‌లో అత్యాధునిక పరికరాలతో చికిత్సలు, ప్రత్యేక సలహాలు అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## వనస్థలిపురం తాజా మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డిని కలిసిన సీ.బీ.ఐ కాలనీ నివాసులు



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 26:** వనస్థలిపురం డివిజన్‌కు చెందిన సీబీఐ కాలనీ నివాసులు, వనస్థలిపురం డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి నివాసానికి మర్యాదపూర్వకంగా వెళ్లి కలిశారు. కాలనీలో వర్షాల సమయంలో మరియు సాధారణ రోజుల్లో కూడా రోడ్లపై నీరు నిల్వ ఉండడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నీరు నిల్వ ఉండడం వల్ల రాకపోకలకు ఆటంకం కలగడం, దోమలు పెరిగే అవకాశం ఉండటం, ఆరోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితి ఉందని నివాసులు వివరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి సమస్యను శ్రద్ధగా విన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటి నిల్వ సమస్యకు సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నవీన్ కుమార్,డా.మర్రె రవి కుమార్, శివాజీ మరియు ఉదయ్ పాల్గొన్నారు.

## డ్రైవర్లు అవగాహన కార్యక్రమానికి ఎల్బీనగర్ డి.సి.పి అనురాధ




**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 26:** మల్కాజిగిరి కమీషనర్ సూచనల మేరకు, ఆటోనగర్‌లోని టీజీఐఐసీ కార్యాలయంలో డ్రైవర్లకు నేత్రాలయ ఐ హాస్పిటల్ సహకారంతో ట్రాఫిక్ వింగ్‌తో కలిసి అరైవ్ అలైవ్ రోడ్డు సేఫ్టీ ప్రచారంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో, ఎల్బీ నగర్ జోన్ డీసీపీ అనురాధ, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, డీసీపీ మనోహర్, ఏసీపీ కాసిరెడ్డి, ఏసీపీ నవీన్ రెడ్డి, డీఐ రాజేష్ , ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు ఘట్టుమల్లు, శ్రీనివాస్ రెడ్డి, వనస్థలిపురం లా అండ్ ఆర్డర్ పి.ఎస్ అండ్ ట్రాఫిక్ పి.ఎస్ ఎస్ఐలు, ఏఎస్ఐలు మరియు పీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో, హైదరాబాద్ లారీ అసోసియేషన్ డ్రైవర్లు, నవత ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు, వరుణ్ మోటార్ డ్రైవర్లు, మెకానిక్ అసోసియేషన్ డ్రైవర్లు మొదలైన దాదాపు 120 మంది సభ్యులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్, లేన్ డిసిప్లైన్, డ్రంక్ అండ్ డ్రైవ్, అనధికార పార్కింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్/సీట్‌బెల్ట్ అవసరం మొదలైన వాటి గురించి అధికారులు వివరించారు. నేత్రాలయ వైద్యులు మరియు వారి సిబ్బంది డ్రైవర్లకు కంటి పరీక్ష నిర్వహించారు.

## సంతు సేవాలాల్ జయంతి గోడ పత్రిక ఆవిష్కరణ



**టేకులపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 26 (వార్త సంధ్య):** ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 28న నిర్వహించనున్న సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ముగింపు వేడుకల గోడ పత్రికను గురువారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. టేకులపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ద

బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. సమాజ హితం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చైతన్యపురిలో డాక్టర్ రవళి స్కిన్ అవెన్యూ ప్రారంభించిన ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

### మార్చి 1 కి ఫ్రీ క్యాంప్





**ఎల్బీనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 ( వార్త సంధ్య ) :** ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చైతన్యపురిలో డాక్టర్ రవళి స్థాపించిన "స్కిన్ అవెన్యూ" చర్మ వైద్య కేంద్రాన్ని గురువారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, వైద్య రంగ ప్రముఖులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న జనాభాకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం చాలా అవసరమని పేర్కొన్నారు. చర్మ సంబంధిత సమస్యలకు ఆధునిక సదుపాయాలతో చికిత్స అందించే కేంద్రం ప్రారంభం కావడం ఆనందకరమని అన్నారు.అనంతరం డాక్టర్ రవళి రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలు, నిపుణుల సేవలతో ప్రజలకు ఉత్తమ చర్మ వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. హెయిర్ ఫాల్ డాండ్రఫ్, అలోపెక్సియా, విటిలిగో , హెడ్లైన్స్, బ్రంట్ మార్క్స్, చికెన్ పాస్, ఎక్నె స్కేర్స్, స్కిన్ పిగ్మెంటేషన్, సెక్సువల్లీ ట్రాన్స్మిటెడ్ డిసీజెస్ అండ్ హెచ్ఐవి, సోరియాసిస్, ఎనర్జీ, స్కబీస్, లేపరోసి, స్కిన్ ఇన్ఫెక్షన్స్, డ్రగ్ రియాక్షన్ మెయిల్ ప్రాబ్లమ్స్, క్రాకెడ్ హీల్స్ అటెంటికీ చికిత్సలు లభించును. రోగుల నమ్మకమే తమ బలం అని పేర్కొన్నారు. మార్చి ఒకటో తారీకు నాడు ఫ్రీ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రిబ్బన్ కట్టింగ్‌తో ప్రారంభమైన ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే క్లినిక్ సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్, సునీల్ బుచ్చన్న , డాక్టర్ సోములు ఈ.ఎన్.టి డాక్టర్ రవి కిషోర్, టి వెంకట్ రెడ్డి తదితర ముఖ్యులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఆఫీసుకు వెళ్లనక్కర్లేదు

**ఇంటి పన్ను ఇలా చెల్లించండి**

**ఆస్తి పన్ను చెల్లించాలంటే మున్సిపల్ కార్యాలయానికి వెళ్లాల్సిన పని లేదిక**

**ప్రతి ఇంటికీ క్యూఆర్ కోడ్ స్కానర్లు**

**సమస్యలపైనా ఫిర్యాదులు చేయొచ్చు**



సాధారణంగా ఆస్తి పన్ను చెల్లించాలంటే మున్సిపల్ కార్యాలయానికి వెళ్లాలి. మనం ఉంటున్న వీధిలో పేరుకుపోయిన చెత్త తొలగించాలని గ్రీవెన్స్‌లో కమిషనర్‌కు వినతులివ్వాల్సి ఉంటుంది. దాని కోసం మనం ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. కానీ ఇక నుంచి మీరు ఎక్కడికీ వెళ్లాల్సిన పనే లేదు. అధికారులను కలవాల్సిన అవసరం అస్సలే లేదు. అలా అయితే సమస్యలు తీరేదెలా అని అనుకుంటున్నారా? సమాధానం మీ చేతిలోనే ఉంది.ఒక క్యూఆర్ కోడ్‌ని మీ ఇంటి గోడకు, డోర్‌కు అతికిస్తారు. దాన్ని మీ స్మార్ట్ ఫోన్‌తో స్కాన్ చేసి సులువుగా ఆస్తి పన్ను కట్టొచ్చు. దీని ద్వారా ఏమైనా సమస్యలు ఉన్నప్పటికీ వాటి గురించి ఫిర్యాదులు చేయొచ్చు. రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, నగరాల్లో ఈ సరికొత్త ప్రాజెక్టును త్వరలోనే అమలులోకి తీసుకురానున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు.క్యూఆర్ కోడ్‌లు: వివిధ పనుల కోసం నగర, పురపాలక సంస్థల ఆఫీసుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఇప్పటికే ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. సంవత్సరం క్రితం ప్రారంభించిన పుర మిత్ర యాప్ ఇదే కోవకు సంబంధించింది. ఈ యాప్‌లో ఫొటోలతో సహా తాము ఎదుర్కొంటున్న సమస్యలను అప్‌లోడ్ చేసిన వెంటనే, దాన్ని పూర్తిగా విశ్లేషించి వెంటనే పరిష్కారాన్ని ఇచ్చేలే ఈ యాప్‌ని డిజైన్ చేశారు. దీని వినియోగానికి క్రమక్రంగా ఆదరణ పెరుగుతోంది. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఆస్తి పన్ను సహా ఇతరత్రా ఫీజులు కూడా ఇంటి నుంచే చెల్లించే విధంగా మరో వినూత్న ప్రాజెక్టు రూపొందించారు. పట్టణాలు, నగరాల్లోని అపార్ట్‌మెంట్లు, 45 లక్షల ఇళ్లు, వ్యాపార సముదాయాలకు ఈ యాప్ క్యూఆర్ కోడ్‌లు అతికించనున్నట్లు తెలుస్తుంది.

**స్కాన్ చేస్తే సమాచారం:** ఇంటి యజమానులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన వెంటనే ఆ ఇంటికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. ఇళ్లు, దుకాణాల నిర్మాణ విస్తీర్ణం, ప్రతీ ఏడాది కడుతున్న ఆస్తిపన్ను, బకాయిలు గానీ ఏం ఉన్నా ఆ వివరాలు ఇందులో క్లుప్తంగా కనిపిస్తాయి. దుకాణాలు గానీ వ్యాపార సంస్థలు గానీ అయితే ట్రేడ్ లైసెన్స్ ఫీజుల బకాయిలు కూడా తెలుసుకోవచ్చు.

**2వ దశలో:** క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా ఇళ్లకు సమీపంలోని డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లు, క్లబ్‌లు, హోటళ్లు, జిమ్‌లు, కల్యాణమండపాలు, విద్యాసంస్థలు, సినిమా థియేటర్లు, కమ్యూనిటీ హాళ్ల గురించిన వివరాలు తెలుసుకునేలా కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా వాటిని సంప్రదించేందుకు వివరాలు సహా ఫోన్ నంబర్లు కూడా పెడుతున్నారు. 2వ దశలో ఇన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలుపుతున్నారు.

**కేంద్రం నిధులు:** నగర, పురపాలక సంస్థల సేవల గురించి సులువుగా తెలుసుకునేలా కేంద్రం ప్రవేశపెట్టిన 'సిటీ సర్వీస్ సెంటర్ల' కార్యక్రమంలో భాగంగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందుకోసం కేంద్రం కేటాయించిన నిధుల్లోంచి కొంత ఖర్చు చేయనున్నారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్

**ఆ బస్సుల్లో టికెట్ ధరల తగ్గింపు**

**మార్చి 1 నుంచే అమల్లోకి**

**నష్టాలను తగ్గించి ఆక్యుపెన్సీ రేషియో పెంచేందుకు నిర్ణయం**

**ఆర్టీసీ డిపో మేనేజర్లకు సర్క్యులర్ జారీ**

**వేసవిలో ఏసీ ప్రయాణికులను ఆకర్షించేలా ప్లాన్!**




ప్రయాణికుల కోసం టీజీఎస్ ఆర్టీసీ 'చల్లని' శుభవార్త ప్రకటించింది. సంస్థ నష్టాలను తగ్గించి ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) పెంచేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలో ఉన్న మెట్రో డీలక్స్ బస్సులతో పాటు ఎలక్ట్రిక్ మెట్రో ఏసీ సర్వీసుల్లో టికెట్ రేట్లను తగ్గిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్టీసీ ఉన్నతాధికారి డిపో మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేశారు. మార్చి 1 నుంచి మే చివరి వరకు తగ్గింపు ధరలు అమల్లో ఉండనున్నాయి. ఈ వేసవిలో సూర్యుడి భగభగల నేపథ్యంలో ఏసీ ప్రయాణికులను ఆకర్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

**ప్రయోజనాలు ఏంటో తెలుసా! :** హైదరాబాద్ మహానగరంలో ప్రస్తుతం 275 మెట్రో డీలక్స్ బస్సులు 255 ట్రిప్పులు, 90 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు 731 ట్రిప్పులు తిరుగుతున్నాయి. వీటిలో 60 శాతానిపైగా ఆక్యుపెన్సీనే లేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడున్న ధరలను సవరించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఆ సవరించిన ధరల జాబితాను చూస్తే ఇలా ఉన్నాయి. మెట్రో డీలక్స్ బస్సులో గతంలో నాలుగు కిలోమీటర్ల ప్రయాణానికి రూ.30 టికెట్ ఉండగా, ప్రస్తుతం దాన్ని రూ.25కు తగ్గించారు. ఇక ఈ-మెట్రో ఏసీ సర్వీసులో గతంలో రూ.35 ఉండగా ఇప్పుడు రూ.25కి తగ్గించారు.

**పాత, కొత్త ధరలను పోల్చితే ప్రయాణికులకు లబ్ధి ఇలా**

| దూరం (కి.మీలలో ) | మెట్రో డీలక్స్ ఆదా (రూ.ల్లో) | ఈ- మెట్రో ఏసీ ఆదా |
|---|---|---|
| 1-3 0 నుంచి 10 | 5 నుంచి 10 | |
| 4-15 5 నుంచి 10 | 10 నుంచి 15 | |
| 16-21 | 10 నుంచి 15 | 10 నుంచి 15 |
| 22-30 | 5 నుంచి 10 | 5 నుంచి 10 |

మరో 1085 ఎలక్ట్రిక్ బస్సులు : గ్రేటర్ హైదరాబాద్‌లో మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు త్వరలోనే రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. నగరంలో ప్రజా రవాణాను మరింత వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం ఈ డ్రైవ్ పథకం కింద టీజీఎస్ ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురానుంది. రాబోయే రోజుల్లో విద్యుత్ రవాణా వ్యవస్థ దిశగా మరింత ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా సంస్థ 1085 ఎలక్ట్రిక్ బస్సులను తీసుకు వస్తుంది.

**పాస్‌లు ఉన్నాయి కానీ బస్సుల్లేవు! :** నగరంలో ప్రతి నెల పది వేల మంది ఆర్డినరీ మంత్లీ పాస్‌లు తీసుకుంటున్నారు. ఎక్స్‌ప్రెస్ పాస్‌లు 80,000 మంది, మెట్రో డీలక్స్ బస్సు పాసులు 9000 మంది తీసుకుంటున్నారు. డీలక్స్ పాస్ తీసుకున్నవారికి ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్‌లలోనూ ప్రయాణించే సౌకర్యం కూడా ఉంది. దీని వల్ల సులభతర ప్రయాణం, సౌకర్యవంతంగా ఉంటుందని డీలక్స్ పాస్ తీసుకుంటే సర్వీసులు తగ్గుతున్నాయి. గత సంవత్సరంలో ఏప్రిల్‌లో మెట్రో డీలక్స్ బస్సులను రోడ్డెక్కించిన ఆర్టీసీ, మొదట్లో 1ఎ ,49 వీ, 3ఖ, 3, 3ఖా, 16 ~ూ మార్గాల్లో ప్రారంభించింది. ఈ తర్వాత మరికొన్నింటిని ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్, ఏఎస్‌రావునగర్, సఫిల్‌గూడ, అనుటెక్స్, మల్కాజిగిరి, మెట్టుగూడ, రైల్ నిలయం, సికింద్రాబాద్, అఫ్జల్‌గంజ్, క్రాస్‌రోడ్స్, బర్కత్‌పురా, విద్యానగర్, తార్నాక తదితర ప్రాంతాలకు సర్దుబాటు చేసింది. ఆ తర్వాత కొన్నాళ్లకు బస్సులను వేరే మార్గాలకు మళ్లించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

# 30 ఏళ్ల వన వాసం వీడి జన జీవన స్రవంతిలోకి

**చొక్కారావు కోసం కుటుంబసభ్యుల ఎదురుచూపులు**

**మావోయిస్టు కీలక నేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ లొంగుబాటు**

**దాదాపు 30 ఏళ్లు అడవిలోనే అజ్ఞాత జీవితం గడిపిన దామోదర్**

**దామోదర్ లొంగుబాటుతో ఆనందంతో భావోద్వేగానికి గురైన కుటుంబసభ్యులు**



కారడవిలోనే 30 ఏళ్ల అజ్ఞాత వాసం. కుటుంబ సభ్యులకూ ఆచూకీ తెలియని వైనం. కనీసం ఉన్నాడో లేడో కూడా తెలియని పరిస్థితి. అడవిలో ఎప్పుడు తుపాకులు గర్జించినా వీరికి భయమే. ఇన్నాళ్లకు వీరి వేదన ఇప్పుడు తీరింది. ఎదురు చూపులు ఫలించాయి. మంగళవారం మావోయిస్టు చరిత్రలోనే అత్యంత కీలక లొంగుబాటు జరిగింది. ఒకేసారి నలుగురు అగ్రనేతలు అరణ్యం వీడి జన జీవన స్రవంతిలోకి వచ్చారు. పార్టీ అత్యున్నత నిర్ణాయక కమిటీ అయిన పొలిట్‌బ్యూరో సభ్యుడు తిప్పిరి తిరుపతి, కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు గంగన్నతో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నారన్న సమాచారం వారి కుటుంబ సభ్యులను ఆనందంలో ముంచెత్తింది.

**30 ఏళ్లుగా అడవిలోనే అజ్ఞాతం :** ములుగు జిల్లా త్వాడాయి మండలం కాల్వపల్లికి చెందిన దామోదర్ తన పెద్ద నాన్న కుమారుడైన నాగేశ్వరరావు ప్రోద్బలంతో పీపుల్స్‌వార్ వైపు అడుగులు వేసి, దాదాపు 30 ఏళ్లు అడవిలోనే అజ్ఞాత జీవితం గడిపారు. ఏటూరునాగారం మహదేవపూర్ దళ సభ్యుడి నుంచి ప్రస్థానం మొదలై, అంచెలంచెలుగా ఎదుగుతూ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా పని చేశారు. మూడు దశాబ్దాల క్రితం ఇల్లు విడిచి వెళ్లిన దామోదర్ ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు తల్లడిల్లారు. అతని క్షేమ సమాచారం తెలియక ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు.

**అడవిలో కాల్పులు జరిగినప్పుడల్లా అలజడి :** ఎప్పుడు అడవిలో కాల్పులు జరిగినా, ఎలాంటి వార్త వినాల్సి వస్తుందోనని ఆందోళన పడ్డారు. ఆపరేషన్ కగార్ నేపథ్యంలో కర్రెగుట్టల్లో కేంద్ర బలగాలు జల్లెడ పడుతున్న క్రమంలో చొక్కారావు ప్రాణాలకు హాని జరుగుతుందని కుటుంబ సభ్యులంతా ఆందోళన చెందారు. ఉద్యమ బాట పట్టిన ఆయన, ప్రస్తుత పరిస్థితుల్లో లొంగిపోయి ఇంటికి తిరిగి రావాలని అంతా కోరుకున్నారు. అనూహ్యంగా వారు కోరుకున్నట్లుగానే చొక్కారావు లొంగుబాటు సమాచారం గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న తల్లి బతుకమ్మ, వదిన పైడక్క సంతోషంతో భావోద్వేగానికి గురయ్యారు.లొంగిపోయావు. తొందరగా మా ఇంటికి రావాలని కోరుతున్నా. కుటుంబ సభ్యులను కలుసుకుని అందరం కలిసి బతకాలి. అమ్మ ఆరోగ్యం కూడా బాగాలేదు. అందరూ దామోదర్ చనిపోయారని నమ్మారు. కానీ మేము మాత్రం నమ్మలేదు. ఎందుకంటే అతనికి భుజంపై పుట్టు మచ్చ ఉండటం నాకు గుర్తుండటంతో చనిపోలేదని నమ్మాను. - పైడక్క, దామోదర్ వదిన

**నాగేశ్వరరావు మురళిలు ఎన్‌కౌంటర్లలో మృత్యువాత :** బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కుటుంబం నుంచి నలుగురికి ఉద్యమ చరిత్ర ఉంది. దామోదర్ పెదనాన్న కుమారుల్లో రాంబాబు అలియాస్ జనార్దన్ ముందుగా పీపుల్స్ వార్‌లోకి వెళ్లగా, ఆ తరువాత ఆయన సోదరులు నాగేశ్వర రావు, మురళి కూడా ఉద్యమ బాట పట్టారు. రాంబాబు చనిపోగా నాగేశ్వర రావు, మురళిలు ఎన్‌కౌంటర్లలో మృత్యువాతపడ్డారు. వీరి చిన్నాన్న కుమారుడైన దామోదర్ బయ్యక్కపేటలో ప్రాథమిక విద్యాభ్యాసం, గోవిందరావుపేటల్లో ఇంటర్ వరకూ చదివారు. కడుపున పుట్టిన కుమారున్ని కళ్లారా చూసుకోవాలని దామోదర్ తల్లి బతుకమ్మ వెయ్యి కళ్లతో ఆశగా ఎదురుచూస్తోంది. కనీసం తను పోయేముందైనా కుమారుడిని ఒక్కసారైనా చూస్తానా అని బాధ పడిన ఆ తల్లి హృదయం ఇప్పటికి కుదుటపడింది.

# శాసనమండలిలో సోము వీర్రాజుపైకి దూసుకెళ్లిన వైసీపీ సభ్యులు

**సభ వాయిదా**

**రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చర్చ సందర్భంగా సభలో గందరగోళం**

**చర్చ అనంతరం మరో ప్రశ్నపై మాట్లాడేందుకు సిద్ధమైన సోము వీర్రాజు**

**వీర్రాజుపై దాడికి యత్నించిన వైసీపీ సభ్యులు**



ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఈరోజు రణరంగాన్ని తలపించింది. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య చెలరేగిన వివాదం చివరకు తోపులాట వరకు వెళ్లడంతో సభలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ముగిసిన తర్వాత, ఈ అంశంపై మరింత చర్చ జరపాలని వైసీపీ సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళం మొదలైంది. అయితే, మంత్రి వివరణ పూర్తయిందని స్పష్టం చేసిన మండలి ఛైర్మన్ మోషేనురాజు... తదుపరి ప్రశ్నకు అవకాశం కల్పించారు. ఈ తరుణంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడేందుకు ప్రయత్నించగా... వైసీపీ సభ్యులు అడ్డుకున్నారు.తమ నిరసన కొనసాగుతుండగానే సోము వీర్రాజుకు మైక్ ఎలా ఇస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయెల్ తదితరులు ఒక్కసారిగా వీర్రాజు సీటు వైపు దూసుకెళ్లారు. కేవలం వాగ్వాదానికే పరిమితం కాకుండా, ఆయనపై దాడికి యత్నించడంతో సభలో కలకలం రేగింది. పరిస్థితి విషమిస్తుండటంతో అప్రమత్తమైన మంత్రులు అనిత, గొట్టిపాటి రవికుమార్ వెంటనే సోము వీర్రాజుకు అండగా నిలబడి, వైసీపీ సభ్యులను అడ్డుకున్నారు. ఇరుపక్షాల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరగడం, సభ్యులు ఒకరిపై ఒకరు దూసుకురావడంతో సభ నియంత్రణ తప్పింది. ఈ క్రమంలో పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో ఛైర్మన్ మోషేనురాజు సభను రేపటికి వాయిదా వేశారు.

# ఒక్కటైన విజయ్ దేవరకొండ, రష్మిక

**ఉదయ్‌పూర్‌లో ఘనంగా వివాహం**

**రెండు కుటుంబాల సంప్రదాయాల ప్రకారం జరుగుతున్న వివాహం**

**పెళ్లికి ముందు 'విరోష్ ప్రీమియర్ లీగ్' పేరుతో క్రికెట్ సందడి**

**మార్చి 4న హైదరాబాద్‌లో సినీ, రాజకీయ ప్రముఖులకు రిసెప్షన్**



టాలీవుడ్ స్టార్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ఎట్టకేలకు ఒక్కటయ్యారు. తమ రిలేషన్‌షిప్‌పై కొన్నేళ్లుగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ ఇవాళ ఉదయం 10:10 గంటలకు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వీరి వివాహం జరిగింది. విజయ్, రష్మిక మెడలో మూడు ముళ్లు వేసి ఆమెను తన జీవిత భాగస్వామిగా స్వీకరించారు.ఈ వివాహ వేడుక రెండు విభిన్న సంస్కృతుల కలయికగా అత్యంత వైభవంగా జరుగుతోంది. ఉదయం విజయ్ కుటుంబ పద్ధతిలో హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి తంతు పూర్తికాగా, ఈరోజు సాయంత్రం 4:30 గంటలకు రష్మిక కుటుంబ ఆచారాల ప్రకారం మరోసారి వివాహం నిర్వహించనున్నారు. ఈ వేడుకకు పలువురు సినీ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.పెళ్లికి ముందు జరిగిన వేడుకలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. బుధవారం జరిగిన హల్దీ వేడుక ఫొటోలను ఈ జంట ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోగా, అభిమానులు పెద్ద ఎత్తున స్పందించారు. అంతకుముందు 'విరోష్ ప్రీమియర్ లీగ్' పేరుతో నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ సైతం వైరల్‌గా మారింది. తమ అభిమాన జంట పెళ్లి చేసుకోవడంతో 'విరోష్' హ్యాష్‌ట్యాగ్‌తో నెటిజన్లు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య ఉదయ్‌పూర్‌లో వివాహం చేసుకున్న ఈ జంట, మార్చి 4న హైదరాబాద్‌లో సినీ, రాజకీయ ప్రముఖుల కోసం భారీస్థాయిలో వెడ్డింగ్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

# సచివాలయం, హెచ్‌ఓడీ టవర్లలో శాఖలకు స్థలం

**సిబ్బంది సంఖ్య ఆధారంగా కేటాయింపు**

**ఆయా శాఖలు, విభాగాధిపతుల కార్యాలయాల నుంచి వివరాల సేకరణ**

**కేటగిరీల వారీగా ప్రామాణిక యూనిట్ ఏరియా నిర్దేశించిన ప్రభుత్వం**



రాష్ట్ర ప్రభుత్వం రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న పలు హెచ్‌ఓడీ (విభాగాధిపతులు)ల భవనాలు, సచివాలయం, కార్యాలయాల టవర్లలో ఏ శాఖకు ఎంత స్థలం కేటాయించాలన్న అంశంపై కసరత్తులు మరింత ముమ్మరం చేసినట్లు తెలుస్తుంది. దీని కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఈ నెల 13న సమావేశమైంది. ఈ క్రమంలో ఆయా విభాగాలు, శాఖల్లో సిబ్బంది (కేడర్ స్ట్రెంగ్త్) వివరాలు సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఆ శాఖలు, విభాగాధిపతుల కార్యాలయాల్లో మంజూరు చేసిన అధికారులు, సిబ్బంది పోస్టులు (శాంక్షన్డ్ స్ట్రెంగ్త్), ప్రస్తుతం పని చేస్తున్న అధికారులు, సిబ్బంది సంఖ్య (వర్కింగ్ స్ట్రెంగ్త్) వివరాల్ని గురువారం నాటికి పంపించాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె. విజయానంద్ సర్క్యులర్ జారీ చేశారు.

**సీఎస్ ఆదేశాలు:** మంత్రులు, విభాగాధిపతులు, కార్యదర్శులు, మిడిల్ లెవెల్ అధికారులు ఇలా వివిధ కేటగిరీల వారీగా కేటాయించే ప్రామాణిక స్థల విస్తీర్ణాన్ని ఆ సర్క్యులర్‌లో పొందుపరిచారు. ఆయా శాఖలు, విభాగాల్లో కేటగిరీల వారీగా వర్కింగ్ స్ట్రెంగ్త్ , శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ వివరాలకు అనుగుణంగా దేనికోసం ఎంత స్థలం కేటాయించాలనే దానిపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులు చేస్తుంది. శాంక్షన్డ్, వర్కింగ్ స్ట్రెంగ్త్ వివరాల్ని పట్టిక రూపంలో సాధారణ పరిపాలనశాఖకు ఈ మెయిల్ ద్వారా పంపించాలని సంబంధిత అధికారులను సీఎస్ ఆదేశించారు.

# సోషల్ మీడియాకు కేంద్రం కీలక ఆదేశం

**ఆదాయం న్యాయబద్ధంగా పంచుకోవాల్సిందే!**

**కంటెంట్ క్రియేటర్లతో ఆదాయం న్యాయబద్ధంగా పంచుకోవాలని సోషల్ మీడియాకు కేంద్ర మంత్రి సూచన**

**జర్నలిస్టులు, మీడియా సంస్థలతో పాటు అందరికీ న్యాయమైన వాటా దక్కాలన్న అశ్విని వైష్ణవ్**

**డిజిటల్ కంటెంట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని వెల్లడి**

**డీప్‌ఫేక్‌లు, ఏఐ కంటెంట్‌పై ఇప్పటికే నిబంధనలు కఠినతరం చేస్తున్న కేంద్రం**



సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తమ ఆదాయాన్ని కంటెంట్ సృష్టించేవారితో న్యాయబద్ధంగా పంచుకోవాలని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. జర్నలిస్టులు, సంప్రదాయ మీడియా సంస్థలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, విద్యావేత్తలు, పరిశోధకులు ఇలా ఎవరైనా సరే, కంటెంట్ సృష్టిస్తే వారికి ఆదాయంలో సరైన వాటా దక్కాల్సిందేనని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ప్లాట్‌ఫామ్‌లు ఇతరులు అప్‌లోడ్ చేసే కంటెంట్ ద్వారా గణనీయంగా ప్రయోజనం పొందుతున్నాయని, అందుకే కంటెంట్ సృష్టికర్తలకు కూడా వారి సరైన వాటా దక్కాలని ఆయన పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లోని కంటెంట్ క్రియేటర్ల నుంచి మొదలుకొని, తమ పరిశోధనలను పంచుకునే ప్రొఫెసర్ల వరకు అందరికీ ఈ న్యాయం జరగాలన్నారు. ఆదాయ పంపిణీలో న్యాయబద్ధతను తీసుకురావడం ద్వారా దేశంలో డిజిటల్ కంటెంట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల జవాబుదారీతనం, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తున్న తరుణంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఇదిలా ఉంటే.. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మీవట్) గతేడాది ఐటీ రూల్స్-2021కి కీలక సవరణలు ప్రతిపాదించింది. పెరిగిపోతున్న డీప్‌ఫేక్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా సృష్టించిన తప్పుడు సమాచారాన్ని అరికట్టడమే ఈ సవరణల లక్ష్యం. ఈ ముసాయిదా నిబంధనల ప్రకారం ఫేస్‌బుక్, యూట్యూబ్, స్నాప్‌చాట్ వంటి పెద్ద సోషల్ మీడియా సంస్థలు (50 లక్షలకు పైగా వినియోగదారులు ఉన్నవి) ఏఐ ఆధారిత కంటెంట్‌ను స్పష్టంగా లేబుల్ చేయాలి.వీడియోలు లేదా చిత్రాలైతే కనీసం 10 శాతం డిస్‌ప్లేను, ఆడియో అయితే మొదటి 10 శాతం వ్యవధిని ఈ లేబుల్ కవర్ చేయాలి. ఈ కంటెంట్‌కు శాశ్వత మెటాడేటా లేదా ఐడెంటిఫైయర్ జోడించాలని, దానిని మార్చడానికి లేదా తొలగించడానికి వీల్లేదని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఒకవేళ ఏదైనా ప్లాట్‌ఫామ్ ఉద్దేశపూర్వకంగా లేబుల్ లేని ఏఐ కంటెంట్‌ను అనుమతిస్తే, అది ఐటీ చట్టం ప్రకారం 'తగిన శ్రద్ధ' పాటించడంలో విఫలమైనట్లు పరిగణించబడుతుంది.

## రాత్రంతా ఉంచిన పాల గిన్నెను 2 నిమిషాల్లో ఎలా శుభ్రం చేయాలో మీకు తెలుసా



రాత్రంతా బయట ఉంచిన పాల గిన్నెను శుభ్రం చేయడం నిజంగా కష్టమే. పాలు విరిగిపోయినప్పుడు లేదా పాలతో గిన్నెలో అలాగే ఉంచినప్పుడు పాలకు సంబంధించిన మీగడ గిన్నెకు గట్టిగా అతుక్కుపోతుంది. సాధారణంగా కడగడం చాలా కష్టం. అయితే, ఈ మరకలను సులభంగా తొలగించగల కొన్ని ఇంటి నివారణలు ఉన్నాయి.

**1. వేడి నీరు, బేకింగ్ సోడా :** ముందుగా గిన్నెలో వేడి నీటిని పోసి కాసేపు నాననివ్వండి. తరువాత 1 టీస్పూన్ బేకింగ్ సోడా చల్లుకోండి. కొద్దిసేపు ఆగి స్పాంజ్ లేదా గట్టి బ్రష్ తో రుద్దండి. ఇది ఎండిన పాలు సులభంగా బయటకు రావడానికి సహాయపడుతుంది.

2. నిమ్మరసం లేదా వెనిగర్ ఉపయోగించడం నిమ్మరసం లేదా తెల్ల వెనిగర్ సహజ ఆమ్లంగా పనిచేస్తుంది. ఇది పాల ప్రోటీన్ పొరపై బాగా పనిచేస్తుంది. గిన్నెలో నిమ్మరసం లేదా వెనిగర్ పోసి 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత స్క్రబ్ చేసి శుభ్రం చేసుకోండి.

3. ఉప్పు, వేడి నీరు ఒక సహజ స్క్రబ్బర్. గోరువెచ్చని నీటితో కొంచెం ఉప్పు కలిపి, ఆ నీటితో గిన్నెను నానబెట్టండి. తర్వాత ఎండిన పాలను రుద్దండి.

4. ఒక గిన్నెలో కొంచెం డిష్ వాషింగ్ లిక్విడ్, వేడి నీటిని పోసి రాత్రంతా నానబెట్టినట్లయితే, ఉదయం సులభంగా కడగవచ్చు. పాల వాసనను కూడా తొలగిస్తుంది.

5. పాత టూత్ బ్రష్ లేదా స్పాంజ్ ఉపయోగించండి . మీ చేతులు చేరలేని మూలల్లో పాత టూత్ బ్రష్ ఉపయోగించండి. ఇది మూలలకు అంటుకున్న ఎండిన పాలను తొలగించడానికి కూడా సహాయపడుతుంది. కడిగిన తర్వాత పూర్తిగా ఆరబెట్టండి. లేకుంటే వాసన అలాగే ఉండవచ్చు. రాత్రిపూట పాల పాత్రను బాగా కడిగితే తర్వాత ఎలాంటి సమస్యలు ఉండవు. పాలను స్టీల్ లేదా గాజు పాత్రలో నిల్వ చేయడం వల్ల శుభ్రం చేయడం సులభం. ఎండిన పాల గిన్నెను రాత్రంతా శుభ్రం చేయడం మొదట్లో కష్టంగా అనిపించవచ్చు. కానీ పైన పేర్కొన్న చిట్కాలను పాటిస్తే అది సులభం అవుతుంది. మీకు కావలసిందల్లా కొంచెం ఓపిక, సరైన విధానం. మీరు క్రమం తప్పకుండా శుభ్రపరచడం కొనసాగిస్తే, భవిష్యత్తులో మీరు అలాంటి సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.

## కష్టాలతో విసిగిపోయారా.. నిజంగా జీవితాన్ని గెలవాలంటే ఇలా మారి చూపించండి

జీవితంలో ఎత్తు పల్లాలు అనివార్యం. అవి మనల్ని బలపరిచే మెట్ల వంటివి. వైఫల్యాలను సవాళ్లుగా, విజయాలను ప్రోత్సాహంగా భావించండి. సానుకూల దృక్పథం, కృషి, సహనంతో జీవిత నిచ్చెనను ఎక్కండి. ప్రతి అడుగు మీకు కొత్త గమ్యాన్ని చూపిస్తుంది. ఈ ఎత్తు పల్లాలను స్వీకరించి, మీ జీవితాన్ని విజయవంతంగా, సంతోషంగా మార్చుకోండి. ఇందుకు ఈ సీక్రెట్ టిప్స్ మీకు ఉపయోగపడతాయి. జీవితం ఒక సుదీర్ఘ ప్రయాణం, ఇందులో ఎత్తు పల్లాలు సహజం. విజయాలు, వైఫల్యాలు, సంతోషాలు, బాధలు ఈ ప్రయాణంలో భాగమే. ఈ ఎత్తు పల్లాలు జీవిత మెట్లపై మనం ఎక్కే మెట్ల వంటివి. ప్రతి అడుగు మనల్ని కొత్త అనుభవాల వైపు, బలమైన వ్యక్తిత్వం వైపు నడిపిస్తుంది. జీవితంలోని ఈ ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో ఎలా స్వీకరించాలో, అవి మనల్ని ఎలా ఉన్నతంగా నిలబెడతాయో తెలుసుకుందాం.



ఎత్తు పల్లాలు.. జీవితంలో అనివార్యం

జీవితంలో ప్రతి వ్యక్తి విజయాలను, వైఫల్యాలను ఎదుర్కొంటాడు. విజయం మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపితే, వైఫల్యం ఓపికను, సహనాన్ని నేర్పిస్తుంది. ఈ రెండూ లేకపోతే జీవితం రుచిహీనంగా మారుతుంది. ఒక విజయవంతమైన వ్యక్తి కథను చూస్తే, దాని వెనుక అనేక వైఫల్యాలు, సవాళ్లు దాగి ఉంటాయి. ఉదాహరణకు, థామస్ ఎడిసన్ వేల సార్లు విఫలమైన తర్వాతే బల్బును కనుగొన్నాడు. వైఫల్యం అతన్ని ఆపలేదు, బదులుగా కొత్త మార్గాలను చూపించింది.

వైఫల్యం: ఒక అవకాశం

వైఫల్యాన్ని చాలామంది ప్రతికూలంగా చూస్తారు. కానీ, వైఫల్యం అనేది కొత్త పాఠాలను నేర్చుకునే అవకాశం. ఇది మన బలహీనతలను తెలియజేస్తుంది, మనలో మెరుగైన వ్యక్తిని తీర్చిదిద్దుతుంది. ఒక పరీక్షలో విఫలమైన విద్యార్థి మరింత కష్టపడి, తన లోపాలను సరిదిద్దుకుని విజయం సాధిస్తాడు. అదే విధంగా, వ్యాపారంలో నష్టపోయిన వ్యక్తి కొత్త వ్యూహాలతో మరింత బలంగా తిరిగి వస్తాడు. వైఫల్యం మనల్ని నిరాశపరచడానికి కాదు, మనల్ని మరింత దృఢంగా నిలబెట్టడానికి.

విజయం: కృషి ఫలం

విజయం అనేది కష్టపడిన వారికి లభించే బహుమతి. ఇది మనలో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. అయితే, విజయం శాశ్వతం కాదు. దానిని నిలబెట్టుకోవడానికి నిరంతర కృషి, నేర్చుకునే తత్వం అవసరం. ఒక విజయవంతమైన వ్యక్తి తన విజయాన్ని గర్వంగా భావించకుండా, దానిని మరింత ఎదగడానికి ఒక మెట్టుగా భావించాలి. ఉదాహరణకు, ఒక క్రీడాకారుడు ఒక పోటీలో గెలిచిన తర్వాత మరింత కష్టపడి, కొత్త లక్ష్యాలను సాధిస్తాడు.

ఎత్తు పల్లాలను స్వీకరించడం

జీవితంలో ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో స్వీకరించడం చాలా ముఖ్యం. ఈ క్రింది చిట్కాలు ఈ ప్రయాణంలో సహాయపడతాయి. ప్రతి అనుభవం ఒక పాఠంగా భావించండి. వైఫల్యం వచ్చినప్పుడు నిరాశ చెందకుండా, దాని నుండి నేర్చుకోండి. చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకోండి. ప్రతి లక్ష్య సాధన మీకు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. విజయం రాత్రికి రాత్రి సాధ్యం కాదు. సహనంతో, క్రమశిక్షణతో ముందుకు సాగండి. కుటుంబం, స్నేహితులు, గురువుల మద్దతు తీసుకోండి. వారి సలహాలు, ప్రోత్సాహం మీ బలాన్ని పెంచుతాయి. ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి.

జీవితాన్ని ఇలా గెలిచేయండి..

జీవితం అనేది ఒక నిచ్చెన లాంటిది. ప్రతి ఎత్తు, ప్రతి పల్లం ఒక మెట్టు. ఈ మెట్లను ఎక్కడానికి ధైర్యం, సహనం, నమ్మకం అవసరం. ఒక మెట్టు జారినా, మరో మెట్టును గట్టిగా పట్టుకోవడం నేర్చుకోవాలి. ప్రతి అడుగు మనల్ని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి నష్టాలను ఎదుర్కొని, కొత్త వ్యూహాలతో మళ్లీ విజయం సాధించాడు. అదే విధంగా, ఒక విద్యార్థి పరీక్షలో విఫలమై, మరింత కష్టపడి ఉత్తీర్ణత సాధించాడు. ఈ కథలు మనకు ఒకటే చెబుతాయి. మనం ఆగిపోకపోతే ఎత్తు పల్లాలు మనల్ని ఆపలేవు

## ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో తెలుసా దీని గురించి మీరెప్పుడైనా ఆలోచించారా



నిత్య జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగమైపోయింది. దీని వాడకాన్ని మనం తగ్గించలేకపోతున్నాం. ఆహార వినియోగం, నిల్వ నుంచి ప్రతి దశలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నాం. అంతేకాదు మనం ప్లాస్టిక్ వాడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నాం కూడా. అయితే మన చుట్టూ ఉన్న జంతువులు తెలియకుండానే ఈ కవర్లను తిని.. ప్లాస్టిక్ ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనేది కాదనలేని సత్యం. అయినప్పటికీ మనం నిత్య జీవితంలో దాని వాడకాన్ని తగ్గించలేకపోతున్నాం. మనం ఆహార వినియోగం, నిల్వ నుంచి ప్రతి దశలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నాం. అంతేకాదు మనం ప్లాస్టిక్ వాడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నాం కూడా. అయితే మన చుట్టూ ఉన్న జంతువులు తెలియకుండానే ఈ కవర్లను తిని ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇందులో ఆవుల సంఖ్య అత్యధికం. ఇది ఇప్పటి సమస్య కాదు.. ఈ సమస్య చాలా సంవత్సరాలుగా ఆవుల పాలిట శాపంగా మారింది. ఆవులు ప్లాస్టిక్ తినడం మంచిది కాదని అందరికీ తెలుసు. కానీ వాటిని ఎలా నిరోధించాలో? ఆవులకు ఎలాంటి ప్రమాదాన్ని కలిగిస్తుందో? చాలా మందికి అవగాహన లేకపోవడం దురదృష్టకరం. ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో ఇక్కడ తెలుసుకుందాం.. నేటికీ ప్లాస్టిక్ అనేక పశువుల మరణాలకు కారణమవుతోంది. మేత మేసే సమయంలో ఆవులు రోడ్లపై పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తినే ధోరణి పెరుగుతోంది. ప్లాస్టిక్ తినడం వల్ల చనిపోయిన జంతువుల కళేబరాలను కాకులు, గద్దలు కూడా ముట్టుకోవు. అంతేకాకుండా ఆవులను ప్లాస్టిక్ తినవద్దని మనం చెప్పలేం. వాటికి మానవ భాష అర్థంకాదు. అయితే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా మనం ఈ సమస్యను నివారించవచ్చు. మనం వీలైనంత వరకు ప్లాస్టిక్‌లోని ఆహారాన్ని తినాలి. జంతువులకు ఆహారంగా వాటిని పారవేయడం మానేయాలి. అప్పుడే ఇలాంటి సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించవచ్చు. ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందంటే..? కడుపులో ప్లాస్టిక్‌లు జీర్ణం కావు. దీనివల్ల పశువులు చనిపోతాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం వల్ల చనిపోయే జంతువులలో, ఆవుల సంఖ్య మరింత ఎక్కువ. ఆవుల దవడల నిర్మాణం వాటికి ఏమి తింటున్నాయో తెలియదని విధంగా ఉంటుంది. అవి ఆహారాన్ని నమిలినప్పటికీ, వాటి పెదవులు వ్యర్థాలను గుర్తించేంత సున్నితంగా ఉండవు. దీని కారణంగా ఆవులు ప్లాస్టిక్‌ను తింటున్న విషయాన్ని అవి గ్రహించలేవు. పైగా వాటికి వాంతులు చేసుకోవడం రాదు. దీంతో ఆవుల కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ఇతర ఆహారాన్ని తినడానికి వీలు లేకుండా ఉంటుంది. ప్లాస్టిక్ మాత్రమే కాదు చనిపోయిన ఆవుల కడుపులో పదునైన ఇనుప ముక్కలు, మేకులు కూడా కనిపిస్తాయి. ఇటువంటి లోహ వ్యర్థాలు ఆవుల కడుపు, ప్రేగులలోకి ప్రవేశించి వాటి ప్రాణాలను హరిస్తున్నాయి.

## సైలెంట్ కిల్లర్ ప్రాణాలు తీస్తుంది వేసవిలో మీ గుండె జర భద్రం ఎందుకంటే



శీతాకాలంలోనే కాదు, వేసవిలో కూడా గుండె ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.. గుండెపోటు ప్రమాదం వేసవిలో ఎంత ఉంటుందో శీతాకాలంలో కూడా అంతే ఉంటుంది. కాబట్టి, ఇప్పటికే గుండె రోగులుగా ఉన్నవారు వేసవిలో కూడా తమ గుండె ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వేసవిలో గుండెపై ఎక్కువ ఒత్తిడి కలిగేలా ఎలాంటి పనులు చేయకూడదు.. ఇది కాకుండా, వేసవిలో గుండెపోటు కేసులు.. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇంకా ఏమి చేయాలి.. నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండి కష్టపడి పనిచేసే వారికి గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.. చిన్న నిర్లక్ష్యం కారణంగా మిమ్మల్ని ఆసుపత్రిలో చేర్చే ప్రమాదం ఉంది. అందువల్ల, వేసవితోపాటు శీతాకాలంలో గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. వేసవిలో మీ ఆహారం, జీవనశైలిలో స్వల్ప మార్పులు చేయడం ద్వారా, మీరు మీ హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. శీతాకాలంలో గుండె ధమనులు ప్రభావితమైనట్లే, వేసవిలో కూడా అవే ప్రభావితమవుతాయి. రెండింటికీ కారణాలు ఖచ్చితంగా భిన్నంగా ఉన్నప్పటికీ.. గుండె సమస్యలు మాత్రం పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.. కాబట్టి, వేసవిలో కూడా గుండె ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని సూచిస్తున్నారు.

**వేసవిలో పెరుగుతున్న గుండె సమస్యలు.. నిపుణులు ఏం చెబుతున్నారంటే..**

వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండటం గుండె ఆరోగ్యానికి మంచిది కాదని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సునీల్ కత్యాల్ అంటున్నారు. ఇది మీ శరీరాన్ని వేడి చేస్తుంది.. ఈ పరిస్థితుల్లో శరీరాన్ని చల్లగా ఉంచడానికి, శరీరంలోని అన్ని భాగాలకు రక్తాన్ని సరఫరా చేయడానికి గుండె ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. అంటే గుండె వేగంగా కొట్టుకుటుంది.. దీనివల్ల గుండెపై మరింత భారం పెరుగుతుంది. ఇది కాకుండా, మీరు ఎక్కువగా పని చేస్తే, మీకు చెమట ఎక్కువగా పడుతుంది.. దీంతో మీరు డీహైడ్రేషన్ బాధితుడిగా కూడా మారవచ్చు. అలాంటి పరిస్థితులలో గుండెపై ఒత్తిడి కూడా పెరుగుతుంది. దీని కారణంగా, గుండె రోగులకు ఆంజినా (ఛాతీలో నొప్పి, ఒత్తిడి లేదా బిగుతుగా అనిపించే అనుభూతి), గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల, మీ శరీరం వేడెక్కకుండా కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ఎక్కువ వ్యాయామం లేదా పని చేయడం ప్రమాదకరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**మీ హృదయాన్ని జాగ్రత్తగా చూసుకోండి..**

వేసవిలో మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం ద్వారా మంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. దీని కోసం, ఎక్కువసేపు ఎండలో ఉండకండి.. మీ ఆహారాన్ని మార్చుకోండి. వేసవిలో చాలా తేలికైన, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలి. ఆహారంలో ఎక్కువ ద్రవ పదార్థాలు ఉండాలి. కాలానుగుణ పండ్లను తినడం ద్వారా కూడా మీరు హైడ్రేటెడ్‌గా ఉండగలరు.

**మద్యం ధూమపానం నుండి దూరంగా ఉండండి**

దీనితో పాటు, ఎండాకాలంలో మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి.. మద్యం %-% పొగాకు కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఎండలో చల్లగా ఉండటానికి ప్రయత్నించండి. దీనితో పాటు, ఒత్తిడికి దూరంగా ఉండండి. కొన్ని సందర్భాల్లో ఛాతీలో అసౌకర్యం, నొప్పి.. తీవ్ర అలసట.. లాంటివి గమనిస్తే వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి..

## అరటి కాండంలో దాగిన ఆరోగ్య రహస్యం.. కిడ్నీ వ్యాధులున్న వారికి ఇది దివ్యౌషధం



అరటి కాండం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణ, రక్తపోటు నియంత్రణకు అద్భుతమైన ఆహారం. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ కలిగి వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం ఎంతో ప్రయోజనకరం. మొండి వ్యాధులను సైతం తరిమికొట్టేయగల శక్తి దీనికుంది. పలు రకాల ఆరోగ్య సమస్యలకు దీంతో చెక్ పెట్టేయొచ్చు. ఏ సమస్యలకు ఇది ఎలా పనిచేస్తుందో తెలుసుకుందాం.. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహజంగా దొరికే ఆహార పదార్థాలు కీలక పాత్ర పోషిస్తాయి. అరటి కాండం అటువంటి ఆరోగ్య గని. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉన్న ఈ పదార్థం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణకు అద్భుతంగా తోడ్పడుతుంది. సులభంగా లభించే ఈ ఆహారాన్ని రోజువారీ జీవనంలో చేర్చి శరీరాన్ని ఉత్తేజపరుచుకోండి.

**పోషక విలువలు**

అరటి కాండం నీటి శాతం (95%) ఎక్కువగా కలిగి తక్కువ కేలరీలు (100 గ్రా.కు 30 కేలరీలు) అందిస్తుంది. ఫైబర్ (1.5-2 గ్రా./100 గ్రా.), పొటాషియం (300-400 మి.గ్రా.), విటమిన్ బి6, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్స్, ఖనిజాలు కలిగి శరీర ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

**జీర్ణక్రియకు సహాయం**

అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నివారిస్తుంది. గట్ బ్యాక్టీరియా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**మూత్రపిండాల ఆరోగ్యం**

పొటాషియం, నీటి శాతం అధికంగా ఉండటం మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. కిడ్నీ స్టోన్స్ నివారణకు సహాయపడుతుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. మూత్ర మార్గ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రసం రూపంలో తీసుకోవడం ఈ ప్రయోజనాలను పెంచుతుంది.

**బరువు నిర్వహణ**

తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి బరువు తగ్గడానికి అనువైనది. ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది. ఆహారంలో సలాడ్‌గా, కూరగా చేర్చడం ప్రయోజనకరం.

**రక్తపోటు నియంత్రణ**

పొటాషియం రక్త నాళాలను సడలించి రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. యాంటీఆక్సిడెంట్స్ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. రోజువారీ తీసుకోవడం హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తుంది.

**ఉపయోగించే విధానాలు**

అరటి కాండాన్ని కూరగా, సలాడ్‌గా, రసంగా తీసుకోవచ్చు. రసం తయారీకి కాండాన్ని సన్నగా తరిగి, నీటితో కలిపి జ్యూసర్‌లో వేయండి. కొద్దిగా నిమ్మరసం, ఉప్పు కలపడం రుచిని పెంచుతుంది. కూరలో ఉల్లిపాయలు, మసాలాలతో కలిపి వండవచ్చు.

## వామ్మో ఏనుగు కలలో కనిపించిందా త్వరలో మీకు జరిగేది ఇదేనట



సాధారణంగానే మనందరికీ కలలు రావటం సహజం. అయితే, కొందరికీ కలలో పర్వతాలు .. నదులు .. అడవులు .. జంతువులు కనిపిస్తుంటాయి. అలాంటి కలల్లో అప్పుడప్పుడు పులులు .. సింహాలు, ఏనుగులు కూడా కనిపిస్తుంటాయి. అలాంటి జంతువులు కలలో కనిపించినప్పుడు సాధారణంగానే భయపడుతుంటారు. కొందరు ఆ కలను మరుసటి రోజు ఉదయం ఇతరులతో పంచుకుంటారు. మరికొందరు ఎదుటివారికి చెబితే ఏం జరుగుతుందోననే ఆందోళనకి లోనవుతుంటారు. అయితే కలలో ఏనుగు కనిపిస్తే ఏమౌతుందో తెలుసా..? స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు. స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు.

**1 / 5**

కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు. కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు.

**2 / 5**

కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు.

**3 / 5**

కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు.. ఏనుగును గజరాజు అంటారు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు. కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు.. ఏనుగును గజరాజు అంటారు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు.

**4 / 5**

అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుంటాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నాలను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు .. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతుందని నమ్ముతారు. అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుంటాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నాలను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు .. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతుందని నమ్ముతారు.వామ్మో.. ఏనుగు కలలో కనిపించిందా..? త్వరలో మీకు జరిగేది ఇదేనట..!



# ట్రై.. మంత్లీ ఎఫ్‌డీ.. నెలవారీ ఆదాయానికి స్థిరమైన పెట్టుబడి

**మదుపు, పొదుపులకు ఎన్ని మార్గాలున్నా ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)కు మాత్రం ఆదరణ తగ్గడం లేదు.**

**సురక్షిత పెట్టుబడి సాధనాల్లో ఎఫ్‌డీలు అంత పాపులర్ మరి.**

**అందుకే తరాలు మారుతున్నా.. ఇన్వెస్టర్లలో వీటికుండే గిరాకీ చెక్కుచెదరడం లేదు.**

**దీనికి తగ్గట్టుగానే బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ**

**(ఎన్‌బీఎఫ్‌సీ)లు రకరకాల ఎఫ్‌డీలను మార్కెట్‌లో అందుబాటులో ఉంచుతున్నాయి.**




**ట్రై.. మంత్లీ ఎఫ్‌డీ.. నెలవారీ ఆదాయానికి స్థిరమైన పెట్టుబడి :**


మదుపు, పొదుపులకు ఎన్ని మార్గాలున్నా ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)కు మాత్రం ఆదరణ తగ్గడం లేదు. సురక్షిత పెట్టుబడి సాధనాల్లో ఎఫ్‌డీలు అంత పాపులర్ మరి. అందుకే తరాలు మారుతున్నా.. ఇన్వెస్టర్లలో వీటికుండే గిరాకీ చెక్కుచెదరడం లేదు. దీనికి తగ్గట్టుగానే బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు రకరకాల ఎఫ్‌డీలను మార్కెట్‌లో అందుబాటులో ఉంచుతున్నాయి. మంత్లీ ఫిక్స్‌డ్ డిపాజిట్లూ అలా వచ్చినవే. అయితే వీటిలో పెట్టుబడులు ప్రధానంగా రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి లంప్సం ఎఫ్‌డీ నుంచి నెలవారీగా ఆదాయం పొందడమైతే, మరొకటి రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ). అయితే వేర్వేరు ఎఫ్‌డీల్లో నెలనెలా నిర్దిష్ట మొత్తాల్లో పెట్టుబడులు పెట్టడం కూడా ఉంటుంది. చాలా బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల ద్వారా ఈ మార్గాలను మదుపరులు అనుసరించవచ్చు.ఒకేసారి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమైనవారు ఈ ఎఫ్‌డీల ద్వారా నెలవారీ ఆదాయాన్ని ఎంచుకోవచ్చు. 1 నుంచి 5 ఏండ్ల కాలపరిమితిలో ఎఫ్‌డీ చేసి మెచ్యూరిటీ సమయంలో కాకుండా నెలనెలా మీమీ సేవింగ్స్ ఖాతాల్లో వడ్డీ మొత్తాలు జమయ్యేలా చూసుకోవచ్చు.ఎవరికి ఉపయోగకరం: రిటైర్మెంట్ అయినవారు, మిగులు నగదు నిల్వలు ఉన్నవారు.. ఇలా ఎవరైనా నెలవారీ ఖర్చులను అధిగమించడానికి వీటిని ఎంచుకోవచ్చు.వడ్డీరేట్లు: కాలపరిమితి అంతా వడ్డీరేట్లు ఒకేలా ఉంటాయి. సాధారణంగా ఏటా 6-8 శాతం మధ్యలో ఉంటాయి. సీనియర్ సిటిజన్లకు మాత్రం అదనంగా మరో పావు, అర శాతం (0.25-0.50 శాతం) అధికంగా వడ్డీ ఆదాయం లభించే వీలున్నది.పన్నులు: ఈ ఎఫ్‌డీల వడ్డీ ఆదాయంపై మీమీ వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ) శ్లాబుల ప్రకారం పన్నులు వర్తిస్తాయి. అయితే వార్షిక వడ్డీ ఆదాయం సాధారణ పౌరులకు రూ.50,000 దాటితే, సీనియర సిటిజన్లకు లక్ష రూపాయలు మించితే.. బ్యాంకులు/ఎన్‌బీఎఫ్‌సీలు ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ (టీడీఎస్)ను వసూలు చేస్తాయి.నెలవారీ పెట్టుబడులకు..రికరింగ్ డిపాజిట్: ప్రతి నెలా ఒకేరీతి మొత్తాల్లో పొదుపు చేయడానికి ఇష్టపడేవారు ఆర్‌డీలను ఎంచుకోవచ్చు. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్)లాగే ఉంటుంది. అయితే గ్యారంటీడ్, ఫిక్స్‌డ్ డిపాజిట్ తరహా రిటర్నులు, తక్కువ మొత్తాల్లో పెట్టుబడులు ఆర్‌డీల్లో ఉంటాయి. ఎలాంటి ఒడిదుడుకులకు తావులేదు. కాలపరిమితి పూర్తయితే అసలు, చక్రవడ్డీ రెండూ కూడా వస్తాయి.మల్టీపుల్ ఎఫ్‌డీలు: ప్రతి నెలా ఓ కొత్త, వేర్వేరు ఎఫ్‌డీని రకరకాల కాలపరిమితితో ఎంచుకోవచ్చు. ఈ వ్యూహాన్ని 'ఎఫ్‌డీ లాడరింగ్' అంటారు. మెచ్యూరిటీ సమయాల్లో అవసరాలకు ఎక్కువ నగదును అందుకోవచ్చు.

# వెండి ధరల పెరుగుదలపై ఎలాన్ మస్క్ ఆందోళన..

**ఎందుకంటే..ప్రపంచ మార్కెట్‌లో వెండి ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి.**

**ఇప్పటికే సామాన్యుడికి అందనంత దూరానికి చేరుకున్న వెండి..**

**రోజుకొక గరిష్ఠ స్థాయికి చేరుకుంటున్నది.**



ప్రపంచ మార్కెట్‌లో వెండి ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఇప్పటికే సామాన్యుడికి అందనంత దూరానికి చేరుకున్న వెండి.. రోజుకొక గరిష్ఠ స్థాయికి చేరుకుంటున్నది. గతంలో ఎన్నడూ లేనివిధంగా కిలో వెండి ధర ఏకంగా రూ.2.50 లక్షలు దాటింది. ఇండస్ట్రీలకు చాలా కీలకమైన వైట్‌మెటల్ రికార్డు స్థాయిలో పెరగడంపై టెస్లా బాస్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.పారిశ్రామిక అవసరాలకు వెండి చాలా కీలకమైందని, అయితే ఈ స్థాయిలో ధరలు పెరగడం మంచిది కాదని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'ఇది మంచిది కాదు. అనేక పారిశ్రామిక ప్రక్రియలకు వెండి అవసరం' అని ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ధర ఔన్సుకు 79 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది.కాగా, వెండిని ఆభరణాలుగానే కాదు, అనేక పరిశ్రమల్లో పారిశ్రామిక ప్రక్రియల్లో ఉపయోగిస్తారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, సోలార్ పవర్ ప్యానెల్స్, డేటా సెంటర్లు, విద్యుత్ సంబంధిత పరికరాలు వంటి వాటిలో ఉపయోగిస్తారు. మస్క్‌కు ఎలక్ట్రానిక్ వాహన తయారీ సంస్థ ఉన్న విషయం తెలిసిందే. వెండి ధరల పెరగడంపై మస్క్ ఆందోళన వెనుక ఇదే ప్రధాన కారణంగా కనిపిస్తోంది.డిసెంబర్ నెలలో వెండి ధరలు అసాధారణంగా పెరిగాయి. ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా 2026లో ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు దూసుకుపోతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. వెండితోపాటూ బంగారం ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి.

# అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం!

**తీవ్ర ఒడిదుడుకుల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్లు గత వారం స్వల్ప లాభాల్లోనే ముగిశాయి.**

**అంతకుముందు వారం ముగింపుతో చూస్తే..**

**సెన్సెక్స్ 112.09 పాయింట్లు పడిపోయి 85,041.45 దగ్గర నిలిచింది.**

**నిఫ్టీ 75.90 పాయింట్లు దిగజారి 26,042.30 వద్ద స్థిరపడింది.**



**అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం!**

తీవ్ర ఒడిదుడుకుల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్లు గత వారం స్వల్ప లాభాల్లోనే ముగిశాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే.. సెన్సెక్స్ 112.09 పాయింట్లు పడిపోయి 85,041.45 దగ్గర నిలిచింది. నిఫ్టీ 75.90 పాయింట్లు దిగజారి 26,042.30 వద్ద స్థిరపడింది. ఇక ఈ వారం విషయానికొస్తే.. దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితులతో మదుపరులు అమ్మకాల ఒత్తిడికి లోనుకావచ్చన్న అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కాస్త కోలుకుంటున్నట్టు కనిపిస్తున్నా.. ఇంకా ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి దరిదాపుల్లోనే కొట్టుమిట్టాడుతున్నది.ఈ క్రమంలో మళ్లీ నష్టాలకు లోనైతే మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతినవచ్చు. అయితే ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మద్దతిస్తే.. సూచీలు లాభాల్లో పరుగులు తీయవచ్చు. ఇక ఎప్పట్లాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, ఇతర అంతర్జాతీయ పరిణామాలూ కీలకమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 25,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 25,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 26,200-26,400 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.గమనిక..: స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. ఇక్కడ ఒడిదుడుకులు చాలా సహ జం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనా ల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించ దు. ఎవరి పెట్టుబడులకు వారిదే బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# కంపెనీ అమ్మేసి ఉద్యోగులకు రూ.2వేల కోట్ల బోనస్! ఒక్కొక్కరికీ రూ.4 కోట్ల మేర బెనిఫిట్!

**దాదాపు 540 మంది ఉద్యోగులకు ఈ మొత్తం అందేలా ప్లాన్**

**ఐదేళ్ల కాలంలో ఆ సిబ్బంది ఒక్కొక్కరికీ రూ.4 కోట్ల మేర ఆదాయం**

సాధారణంగా కొన్ని కంపెనీలు ఉద్యోగులకు పండుగల సమయంలో బహుమతులు, బోనస్‌లు ప్రకటిస్తుంటాయి. అచ్చం అలానే క్రిస్మస్ వేళ తన ఉద్యోగులకు భారీ సర్‌ప్రైజ్ ఇచ్చారు ఓ కంపెనీ సీఈఓ. ఏకంగా రూ.2000కోట్ల బోనస్‌ను కేటాయించి ఆశ్చర్యపరిచారు. దాదాపు 540 మంది ఉద్యోగులకు ఈ మొత్తం అందేలా చూశారు. ఇంతకీ ఆ కంపెనీ ఏంటి? ఎవరా సీఈఓ ఇప్పుడు తెలుసుకుందాం.అమెరికాలోని లూసియానా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫైబర్‌బాండ్ సంస్థకు గ్రాహమ్ వాకర్ సీఈఓగా వ్యవహరిస్తున్నారు. తన తండ్రి స్థాపించిన ఈ నిర్మాణ రంగ సంస్థను 1.7 బిలియన్ డాలర్లకు ఇటీవల అమ్మేశారు. అయితే, ఈ విక్రయానికి ముందే కొనుగోలుదారైన ఈటన్ సంస్థకు ఒక షరతు విధించారు. ఇందులో 15 శాతం వాటా (సుమారు రూ.2వేల కోట్లు)ను కొన్నేళ్లుగా ఈ సంస్థలోనే కొనసాగుతోన్న 540 మంది ఉద్యోగులకు కేటాయించాలని స్పష్టం చేశారు. అందుకు ఈటన్ అంగీకరించడంతో రానున్న ఐదేళ్ల కాలంలో ఆ సిబ్బంది ఒక్కొక్కరికీ రూ.4 కోట్ల మేర అందనుంది. ఇప్పటికే అది వారి ఖాతాల్లో జమ కావడం మొదలైంది. ఆ ఉద్యోగులు కొత్త యాజమాన్యం కింద దీర్ఘకాలం ఉద్యోగంలో కొనసాగితే, వారికి అందే మొత్తం ఇంకా పెరగనుంది."మొదట ఈ వార్తను ఎవరూ నమ్మలేదు. ఇదంతా ఆశ్చర్యంగా అనిపించింది. ఇది మాకు లాటరీనే" అని బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తోన్న హెక్టర్ మొరెనో అన్నారు. 1995 నుంచి ఆ సంస్థలో పనిచేస్తోన్న లేసియాకీ, తమకు కేటాయించిన మొత్తం గురించి తెలుసుకొని ఉద్వేగానికి లోనయ్యారు. ఈ డబ్బుతో తన అప్పులు తీర్చుకుంటానని తెలిపారు. ఇలా ఉద్యోగులు ఒక్కోలా తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గ్రాహమ్ తండ్రి క్లాడ్ వాకర్ ఈ ఫైబర్‌బాండ్ సంస్థను 1982లో స్థాపించగా, డిసెంబర్ 31న సీఈఓ పదవి నుంచి గ్రాహమ్ దిగిపోనున్నారు. ప్రస్తుతం ఈ బోనస్ వార్త నెట్టింట్లో వైరల్‌గా మారింది. దీనిపై "ఇది మంచి క్రిస్మస్ స్టోరీ. ఇలాంటి పెట్టుబడిదారీ విధానం మనకు చాలా అవసరం. ఈ బాస్ తన ఉద్యోగుల్ని కుటుంబంలా భావించారు" అని నెటిజన్లు స్పందిస్తున్నారు.అంతకుముందు ఓ ఫార్మా కంపెనీ యజమాని కూడా క్రిస్మస్ సందర్భంగా తన ఉద్యోగులకు ఏకంగా కార్లను కానుకగా ఇచ్చారు. హరియాణాకు చెందిన ఎమ్‌కే భాటియా తన సంస్థను విజయవంతంగా నడిపించిన ఉద్యోగులకు ఇలా కార్లను కానుకగా ఇచ్చి అందరినీ ఆశ్చర్య పరిచారు. ఇందుకు ఆ యజమాని ఇటీవల బాలీవుడ్‌లో విడుదలైన 'ధురంధర్' సినిమా నుంచి ప్రేరణ పొందినట్లు చెప్పారు.ఇప్పుడు మాత్రమే కాదు అయితే ఎమ్‌కే భాటియా ఇలా కార్లను కానుకగా ఇవ్వడం ఇదే మొదటిసారేం కాదు. ఈ ఏడాది దీపావళికి కూడా ఇలాంటి ఉత్తమ ఉద్యోగులకు కార్లను గిఫ్ట్‌గా ఇచ్చారు. కంపెనీలో 'స్టార్ పెర్‌ఫార్మర్ ఆఫ్ ది ఇయర్'గా నిలిచిన 15 మంది ఉద్యోగులకు అక్టోబర్ 14న కార్లను కానుకగా ఇచ్చారు. టాటా పంచ్, మారుతి గ్రాండ్ విటారా వాహనాలను ఉద్యోగులకు అందించారు. ఈ కార్లను కంపెనీ పేరు మీదే కొని వాటికి ప్రతి నెలా ఫైనాన్స్ చెల్లిస్తారు. అయితే, ఉద్యోగులకు ఇచ్చిన వాహనాలు కూడా కంపెనీ వద్దే ఉంటాయి. కానీ వాటిని ఉద్యోగులు వివిధ పనులకు ఉపయోగించుకోవచ్చు. కంపెనీ అవసరం కోసం వాటిని వాడితే ఇంధనం ఖర్చును కూడా సంస్థ భరిస్తుంది. వ్యక్తిగతంగా కారును వినియోగిస్తే మాత్రం ఉద్యోగే ఇంధన ఖర్చును పెట్టుకోవాలి.



# డిజిటలైజేషన్‌లో యూటర్న్!.. ఆన్‌లైన్‌లో కొత్త ఖాతాల విషయంలో బ్యాంకర్లు అప్రమత్తం

**కొత్త ఖాతాల విషయంలో బ్యాంకర్లు డిజిటలైజేషన్ కంటే సంప్రదాయ పద్ధతులకే మొగ్గు చూపుతున్నారు.**

**ఆన్‌లైన్ ద్వారా బ్యాంక్ ఖాతాలను తెరువాలని కోరుకునే కస్టమర్ల**

**కోసం బడా బ్యాంకు లు ఇప్పుడు భౌతిక పరిశీలనలకే ఆసక్తి కనబరుస్తున్నాయి మరి.**

**మ్యూల్ అకౌంట్లు, మోసాల నేపథ్యంలో కస్టమర్ల ఇంటికే రిలేషన్‌షిప్ మేనేజర్లు వెళ్లి పనిని పూర్తిచేస్తున్నారు.**

**డిజిటలైజేషన్‌లో యూటర్న్!..** ఆన్‌లైన్‌లో కొత్త ఖాతాల విషయంలో బ్యాంకర్లు అప్రమత్తం

పెరుగుతున్న మ్యూల్ అకౌంట్స్, మోసాలు కారణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27: కొత్త ఖాతాల విషయంలో బ్యాంకర్లు డిజిటలైజేషన్ కంటే సంప్రదాయ పద్ధతులకే మొగ్గు చూపుతున్నారు. ఆన్‌లైన్ ద్వారా బ్యాంక్ ఖాతాలను తెరువాలని కోరుకునే కస్టమర్ల కోసం బడా బ్యాంకు లు ఇప్పుడు భౌతిక పరిశీలనలకే ఆసక్తి కనబరుస్తున్నాయి మరి. మ్యూల్ అకౌంట్లు, మోసాల నేపథ్యంలో కస్టమర్ల ఇంటికే రిలేషన్‌షిప్ మేనేజర్లు వెళ్లి పనిని పూర్తిచేస్తున్నారు. లేకపోతే కస్టమర్లను సమీప బ్యాంక్ శాఖలకు రావాలని బ్యాంక్ వర్గాలు కోరుతున్నాయి.**బడా బ్యాంకుల్లో..**ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియాలు తమ ఎండ్-టు-ఎండ్ డిజిటల్ ఆన్‌బోర్డింగ్ వ్యవస్థల్ని పక్కనపెట్టినట్టు తెలుస్తున్నది. ఐసీఐసీఐ బ్యాంక్ తమ ఇన్‌స్టా-అకౌంట్ ఓపెనింగ్ సర్వీస్‌ను ఆపేసిందని సమాచారం. కేవలం సాలరీ ఖాతాలకే డిజిటల్ ప్రక్రియను వినియోగిస్తున్నట్టు చెప్తున్నారు. మిగతా ఖాతాలను ఆశించే కస్టమర్లు డాక్యుమెంట్స్ సమర్పణకు సమీప బ్యాంక్ శాఖకు వెళ్లాలని బ్యాంక్ అధికారులు సూచిస్తున్నారు. దరఖాస్తుల పరిశీలనకు కస్టమర్ల ఇండ్లకే బ్యాంక్ అధికారులూ వెళ్తున్నారని బ్యాంక్ వర్గాలు చెప్తున్నాయి. పైగా పెరుగుతున్న మోసాలకు నో యువర్ కస్టమర్ (కేవైసీ) నిబంధనలను పాటించకపోవడమేనంటూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) బ్యాంకులపై జరిమానాలనూ వేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఈ ఫైన్ల నుంచీ తప్పించుకున్నట్టు అవుతుందని చాలా బ్యాంకులు భౌతిక పరిశీలనలకే జై కొడుతున్నాయి.**మ్యూల్ ఖాతాల సెగ** అమాయక ఖాతాదారులను ఏమార్చి నేరగాళ్లు.. తమ అక్రమ కార్యకలాపాల నుంచి ఆర్జించిన సొమ్మును పొందడానికి, బదిలీ చేయడానికి వారి బ్యాంక్ ఖాతాలను వాడుకుంటూ ఉంటారు. మనకు తెలియకుండానే మోసపూరితంగా మన డాక్యుమెంట్లను వాడుకుని బ్యాంకుల్లో మన పేరిట ఖాతాలనూ తెరుస్తారు. వీటినే మ్యూల్ అకౌంట్స్ అంటారు. అయితే ఈ వ్యవహారాన్ని బ్యాంకులు గుర్తిస్తే సదరు ఖాతాలు మూతబడిపోతాయి. అంతేగాక దీంతో ప్రమేయంలేని అమాయకులు సమస్యల్లో పడుతారు. భవిష్యత్తులో వారికి బ్యాంకింగ్ లావాదేవీలు కష్టతరంగా మారుతాయి. ఇక ఇటీవలికాలంలో ఈ మ్యూల్ అకౌంట్స్ పెరిగిపోతున్నాయి.గత ఏడాది పెద్దపెద్ద బ్యాంకుల్లో మోసపూరిత నగదు లావాదేవీలు భారీగానే జరిగినట్టు గుర్తించారు. అందుకే ఆన్‌లైన్ అకౌంట్ ఆన్‌బోర్డింగ్ సర్వీసు నిబంధనల్ని కఠినతరం చేస్తున్నామని బ్యాంక్ సిబ్బంది అంటున్నారు. డిజిటల్ బ్యాంకింగ్ మార్గాల ద్వారా నకిలీ డాక్యుమెంట్లతో ఖాతాలు తెరుస్తున్న వైనాన్ని అడ్డుకునే దిశగా బ్యాంకులు వెళ్తున్నాయని, అందుకే కస్టమర్లను నేరుగా సంప్రదించాకే ఖాతాలను తెరుస్తున్నాయని ఓ ఫ్రాడ్ డిటెక్షన్ స్టార్టప్ వ్యవస్థాపకుడు తెలిపారు.**బ్యాంకర్ల మాటేంటి** మ్యూల్ ఖాతాలను గుర్తించి సకాలంలో వాటిని మూసేయకపోతే ఆర్బీఐ జరిమానా వేస్తున్నదని బ్యాంకర్లు చెప్తున్నారు. అందుకే ఆన్‌లైన్‌లో ఖాతాల కోసం వచ్చిన దరఖాస్తులపట్ల అప్రమత్తంగా ఉంటున్నామని పేర్కొంటున్నారు. అయినప్పటికీ కొత్త ఖాతాలకు డిజిటలైజేషన్ ఎంతో ముఖ్యమని కూడా వివరిస్తున్నారు. కాబట్టి కస్టమర్లను నేరుగా కలిసేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రధాన బ్యాంక్‌లోని ఓ ఉన్నతోద్యోగి తెలిపారు. ఇక ఖాతాదారులకు ఈ మోసాల గురించి అవగాహన కల్పిస్తున్నాయి బ్యాంకులు. కార్డ్ నెంబర్లు, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీలు ఎవ్వరికీ చెప్పరాదని సూచిస్తున్నాయి.**ఇదీ సంగతి..**కేంద్రంలో మోదీ సర్కారు అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి బ్యాంకింగ్ వ్యవస్థలో ఆన్‌లైన్ ప్రాధాన్యత పెరిగిపోయింది. అన్నీ ఆన్‌లైన్‌లోనే అన్నట్టు తయారైంది. ఇక పాత పెద్ద నోట్ల రద్దుతో డిజిటల్ పేమెంట్స్ ఊపందుకున్నాయి. కానీ ఇదే సమయంలో బ్యాంక్ మోసాలు కూడా భారీగానే పెరుగడం గమనార్హం. అందరి చేతికి స్మార్ట్‌ఫోన్లు రావడంతో ఇంటర్నెట్ అంతటా విస్తరించింది. 4జీ, 5జీ సేవలు మొదలవడంతో ఇటీవలికాలంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వాడకం సైతం పుంజుకున్నది. ఈ నేపథ్యంలో సైబర్ మోసగాళ్లు మరింత రెచ్చిపోతున్నారు. దీంతో బ్యాంకులు అప్రమత్తమవుతున్నాయి. ఇందులో భాగంగానే పాత సంప్రదాయ పద్ధతులే సురక్షితం అన్న అభిప్రాయానికి వచ్చేస్తున్నారు. అందుకే తమ డిజిటల్ ఆన్‌బోర్డింగ్ ప్రాసెస్‌లోకి ఫిజికల్ చెక్స్ (భౌతికంగా పరిశీలనలు)ను పరిచయం చేస్తున్నారు.



# కవాసాకి నయా బైకు.. ప్రారంభ ధర రూ 8.63 లక్షలు

**ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ కవాసాకి మరో మోటర్‌సైకిల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది.**

**2026 వెర్షన్‌గా విడుదల చేసిన ఈ వర్సెస్ 650 బైకు ధరను రూ.8.63 లక్షలుగా నిర్ణయించింది.**

**కవాసాకి నయా బైకు.. ప్రారంభ ధర రూ 8.63 లక్షలు**

ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ కవాసాకి మరో మోటర్‌సైకిల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. 2026 వెర్షన్‌గా విడుదల చేసిన ఈ వర్సెస్ 650 బైకు ధరను రూ.8.63 లక్షలుగా నిర్ణయించింది. 649 సీసీ ఇంజిన్ సామర్థ్యంతో రూపొందించిన ఈ బైకులో లిక్విడ్-కూల్డ్ ట్విని-సిలిండర్ ఇంజిన్‌తో తీర్చిదిద్దిన ఈ బైకు రెండు రంగుల్లో లభించనున్నది. 66 బీహెచ్‌పీ శక్తినివ్వనున్న ఈ బైకులో ఆరు గేర్లు, డ్యూయల్ 300 ఎంఎం డిస్క్ బ్రేక్, 4.3 ఇంచుల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్‌తో స్మార్ట్‌ఫోన్‌తో కనెక్టింగ్ చేసుకోవచ్చును, యూఎస్‌బీ చార్జింగ్ పాయింట్, ఏబీఎస్, అలాగే విండ్‌స్క్రీన్‌ను ఎటైనా కదిలించుకునే విధంగా డిజైన్ చేసింది.



# ఐటీ లేఆఫ్స్‌ఏ2025 టీసీఎస్ టు అమెజాన్.. లక్ష మందికిపైగా ఉద్యోగులు అవుట్

**టెక్ రంగంలో అనిశ్చితి కొనసాగుతోంది.**

**కృత్రిమ మేధ ప్రవేశం, దేశాల మధ్య నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు**

**వెరసి ప్రపంచవ్యాప్తంగా ఐటీ సెక్టార్ ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది.**

**టీసీఎస్ టు అమెజాన్..** లక్ష మందికిపైగా ఉద్యోగులు అవుట్ టెక్ రంగంలో అనిశ్చితి కొనసాగుతోంది. కృత్రిమ మేధ ప్రవేశం, దేశాల మధ్య నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు వెరసి ప్రపంచవ్యాప్తంగా ఐటీ సెక్టార్ ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది. చిన్న కంపెనీల నుంచి మొదలుకొని దిగ్గజ టెక్ సంస్థల వరకు అన్నీ తమ కార్యకలాపాల్లో ఏఐని భాగం చేస్తూ.. మానవ వనరుల్ని క్రమంగా తగ్గించుకుంటున్నాయి. ఫలితంగా వేల సంఖ్యలో ఉద్యోగులు కొలువులను కోల్పోతున్నారు. టెక్ సెక్టార్‌లో కొనసాగుతున్న కొలువుల కోతలు (ఖుఎశీటటం) ఉద్యోగులు, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ ఏడాది ఐటీ కంపెనీలు లక్ష మందికిపైగా ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించినట్లు ఓ అధ్యయనంలో వెల్లడైంది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 551 టెక్ కంపెనీలు ఈ ఏడాది 1.22 లక్షల మందిని ఉద్యోగం నుంచి తొలగించాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మొదలుకొని అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్, సేల్స్‌ఫోర్స్, హెచ్‌పీ, యాపిల్, మెటా, గూగుల్.. వంటి పెద్దపెద్ద సంస్థలు ఖర్చు తగ్గించుకునేందుకు ఎడాపెడా ఉద్యోగులను తొలగించాయి.



# హీరోయిన్ షాకింగ్ కామెంట్స్



శ్రీ విష్ణు, నయన్ సారిక జంటగా నటిస్తున్న హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసం'. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఫిబ్రవరి 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ నయన్ సారిక సినిమా విశేషాలు పంచుకున్నారు. 'ఇందులో చాలా డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. నా క్యారెక్టర్‌కి చాలా షేడ్స్ వుంటాయి. కొంచెం ఫీమేల్ డామినేటింగ్‌గా ఉంటుంది. ఫస్ట్ ఆఫ్‌లో అబ్బాయిలకి కాస్త చిరాకు కలిగిస్తుంది. కానీ దానికి కారణం ఏమిటో సెకండ్ హాఫ్‌లో రివీల్ అయిన తర్వాత ఆ క్యారెక్టర్‌ని అందరూ అర్థం చేసుకొని, ఇష్టపడతారు. టీజర్‌లో చూసిన కొన్ని సీన్స్ క్యారెక్టర్ కోసం కథ కోసం చాలా ఇంపార్టెంట్. ఇద్దరు లెక్చరర్స్ మధ్య జరిగే ప్రేమ కథ. స్టూడెంట్స్, యూత్ చాలా బాగా కనెక్ట్ అవుతారు. ప్రేక్షకులను నవ్వించడం నిజంగా కష్టం. విష్ణుకి ఆ కామెడీ టైమింగ్ చాలా నేచురల్‌గా వచ్చేస్తుంది. ఆయనతో వర్క్ చేయడం వెరీ ఫన్ జర్నీ' అని తెలిపింది. ఇంకా తన డ్రీమ్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ.. నాకు రాజమౌళి సినిమాలో పనిచేయాలని ఉంది. ఆయన సినిమాలో చేయడం నా డ్రీం ప్రాజెక్టుగా భావిస్తున్నా అని అన్నారు. ఇంకా మాట్లాడుతూ.. నేను లాయర్ కావాలనుకున్నాను. కానీ నాకు సినిమాలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం ఉండేది. ఆ ఇష్టమే నా కెరియర్‌గా మారింది. నటన విషయంలో నేను చాలా హ్యాపీగా ఉన్నాను అని తెలిపింది.

# ఎమోషనల్ జర్నీగా 'మేడ్ ఇన్ కొరియా'



ప్రియాంక మోహన్, దక్షిణ కొరియా నటుడు పార్క్ హై-జిన్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ చిత్రం 'మేడ్ ఇన్ కొరియా'. తమిళనాడులోని ఒక చిన్న పట్టణానికి చెందిన శెన్బాకి దక్షిణ కొరియాకు వెళ్లాలని గొప్ప కల ఉంది. ఆ కల నిజమవుతున్న ప్రయాణాన్ని చూపించే ఈ సినిమా మార్చి 12న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు రా.కార్తిక్ మాట్లాడుతూ.. "కొరియన్, తమిళ సంస్కృతుల మధ్య ఉన్న చారిత్రక అనుబంధాలు నాకు ఎంతో ఆసక్తిని కలిగించాయి. అదే ప్రేరణతో ఈ కథను రూపొందించాను. 'మేడ్ ఇన్ కొరియా' హత్తుకునే స్లైస్-ఆఫ్-లైఫ్ చిత్రం. భాషల్ని దాటి ప్రపంచ సంస్కృతులను కలుపుతున్న కథలను ప్రోత్సహించిన నెట్‌ఫ్లిక్స్‌కు ధన్యవాదాలు' అన్నారు. తన పాత్ర గురించి ప్రియాంక మోహన్ మాట్లాడుతూ.. "శెన్బా కలలు ఆశ్చర్యం, ఆసక్తి నుంచి పుట్టినవి. కథ మొదట వినగానే నాకు ఆ పాత్రతో బలమైన అనుబంధం ఏర్పడింది. నెట్‌ఫ్లిక్స్ చిత్రంలో భాగం కావడం మరింత ప్రత్యేకంగా అనిపిస్తోంది' అన్నారు. కాగా.. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ 'శెన్బా' పాత్రలో కనిపిస్తూ ఎమోషనల్ జర్నీని ఎంతో సహజంగా ఆవిష్కరించింది. 'స్క్విడ్ గేమ్' ఫేమ్ దక్షిణ కొరియా నటుడు పార్క్ హ్యే-జిన్‌తో పాటు నో హో-జిన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.




# బ్రహ్మగిరుల్లో నిధి అన్వేషణ

నాగచైతన్య నిధి అన్వేషకుడి పాత్రలో నటిస్తున్న మిథికల్ అడ్వెంచరస్ థ్రిల్లర్ 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకుడు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. ఫస్ట్‌గ్లింప్స్‌ను మార్చి 5న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇందులో నాగచైతన్య ఓ చీకటి గుహలో నిలబడి చేతిలో ఆయుధం,క్లైంబింగ్ గేర్‌తో సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ సినిమాలో నాగచైత్య ట్రెజర్ హంటర్ పాత్రలో కనిపించనున్నారు. బ్రహ్మగిరి పర్వతాల్లో నిధి అన్వేషణ కోసం అతను చేసే సాహసాలు, ఈ క్రమంలో ఆయనకు పరిచమయ్యే ఓ మార్మిక ప్రపంచం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతుందని, ఈ సినిమా కోసం నాగచైతన్య ప్రత్యేక శిక్షణ తీసుకొని శారీరకంగా మరింత దృఢంగా తయారయ్యారని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, నిర్మాతలు: బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ బి, దర్శకత్వం: కార్తీక్ దండు.



# జాగ్రత్త పడకపోతే ఏమీ మిగలదు!

'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి' అనే మాట చిత్ర పరిశ్రమలో బాగా వినిపిస్తుంటుంది. ప్రత్యేకించి హీరోయిన్ల విషయంలో ఈ మాటని ఇంకాస్త ఎక్కువగా వాడుతుంటారు. హీరోయిన్ తమన్నా కూడా ఇదే విషయాన్ని ఫాలో అవుతున్నారు. "నటీనటులకు దూరదృష్టి అవసరం. లేదంటే మనకంటూ చివరకు ఏమీ మిగలదు?" అని చెబుతున్నారామె. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ గురించి మాట్లాడుతూ-- "నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలి రోజుల్లో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నగారే చూసుకునేవారు. రియల్ ఎస్టేట్, జ్యువెలరీ బిజినెస్ వంటి వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడం నేర్పించడంతోపాటు మార్గనిర్దేశం చేశారు.ప్రస్తుతం నేను రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతోపాటు ఇతర రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. భవిష్యత్తులో అవే నాకు ఉపయోగపడతాయి. ఇండస్ట్రీలో ప్రతి శుక్రవారం ఒకరి తలరాత మారిపోతూ ఉంటుంది. అందుకే అవకాశాలు ఉన్నప్పుడే సంపాదించిన డబ్బును సరైన మార్గాల్లో ఆదా చేసుకోవాలి. గ్లామర్ ఉన్నప్పుడే భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు. కెరీర్ ముగిశాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే... ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకెళుతున్నారు తమన్నా. 'వ్వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్, రేంజర్, ఐపీఎస్ మారియా, వి. శాంతారామ్, రాగిణి 3, నో ఎంట్రీ 2, బోలే చూడియా' వంటి హిందీ సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి.




# రెండో రిలీజ్‌లో కూడా రెచ్చిపోతున్న 'అతడు'

సూపర్ స్టార్ మహేష్ బాబు సినీ ప్రస్థానంలో క్లాసిక్ చిత్రాలలో ఒకటిగా నిలిచిపోయిన వాటిలో 'అతడు' ఒకటి. 2005లో విడుదల అయిన ఈ మూవీ బాక్స్ ఆఫీస్ దగ్గర పెద్ద నెంబర్లను రాబట్టలేకపోయినా ఎంతో మంది ప్రేక్షకుల హృదయాలను మాత్రం గెలుచుకుంది. గత కొద్దికాలంగా తెలుగు సినిమా పరిశ్రమకు సంబంధించిన ఎన్నో సినిమాలను రీ రిలీజ్ చేస్తున్నారు. అలాగే రీ రీ రిలీజ్ లు కూడా చేస్తున్నారు. అందులో కొన్ని సినిమాలకు మంచి కలెక్షన్లు దక్కుతున్నాయి. ఇక మహేష్ నటించిన 'అతడు' సినిమాను కూడా కొంతకాలం క్రితం రీ రిలీజ్ చేశారు. అప్పుడు ఈ క్లాసిక్ కి మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇక ఇప్పుడు ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 28వ తేదీన రీ రీ రిలీజ్ చేయనున్నారు. దానికి కూడా అద్భుతమైన రెస్పాన్స్ జనాల నుండి లభిస్తుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టికెట్ బుకింగ్స్ బుక్ మై షో లో ఓపెన్ అయ్యాయి. ఇలా ఓపెన్ అయ్యాయో లేదో అలా ఈ సినిమా ట్రేండింగ్లోకి వచ్చేసింది. మహేష్ అభిమానులు ఈసారి కూడా 'అతడు' గట్టిగానే వసూళ్లను రాబడుతుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్గా నటించగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించాడు. సోనూసూద్, ప్రకాష్ రాజు, కోటా శ్రీనివాసరావు, బ్రహ్మానందం, సునీల్, అజయ్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన ఈ సినిమాకు మణిశర్మ సంగీతం అందించాడు. జయభేరి బ్యానర్లో ప్రముఖ నటుడు మురళీమోహన్ ఈ చిత్రాన్ని నిర్మించాడు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.in epaper.vaarthasandhya.in. Cell : 73961 22101 , 99517 51662.